بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 9

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

27 ఫిబ్రవరి 2020, 02 రజబ్ 1441, హి.ఖ, 27 తబ్లీఘ్ 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا یَحۡزُنۡكَ الَّذِیۡنَ یُسَارِعُوۡنَ فِی الۡكُفۡرِ ۚ اِنَّھُمۡ لَنۡ یَّضُرُّوا اللّٰہَ شَیۡـًٔا ؕ یُرِیۡدُ اللّٰہُ اَلَّا یَجۡعَلَ لَھُمۡ حَظًّا فِی الۡاٰخِرَۃِ ۚ وَلَھُمۡ عَذَابٌ عَظِیۡمٌ ○ (آل عمران:177)

"అవిశ్వాసమునందు తొందరగా పడి పోవు వారు నీకు దు:ఖమును కల్గించక ఉందురు గాకా! నిశ్చయముగా వారు అల్లాహ్ కు ఎన్నడును ఎట్టి నష్టమును కల్గించలేరు. పరలోకమునందు అల్లాహ్ వారికి ఎట్టి భాగమును ఇవ్వదలచ లేదు. వారి కొరకు చాలా కఠినమైన శిక్ష (విధించబడి) యున్నది.

(ఆలే ఇమ్రాన్: 177)

**రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ మానవులు. ఇతరులు వారి నుండి వారి గుణగణాలను అలవర్చుకున్నారు. ఒకరు ఒక గుణాన్ని అలవర్చు కుంటే మరొకరు మరొక గుణాన్ని అలవర్చుకున్నారు. అలా ఒకరు మరొకరిపై ఒక్కొక్క విషయంలో ప్రాధాన్యతను సంతరించుకున్నారు. యాచించడం మానవుని ధర్మం. ఆమోదించడం దైవధర్మం. అర్థం చేసుకోని వారు మరియు నమ్మకం లేనివారు అసత్యులు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### మనో పవిత్రత మరియు విజయం:

దైవాదేశము ఈ విధముగా గలదు: ఖద్ అఫ్లహ మన్ జక్కాహా వఖద్ ఖాబ మన్ దస్సాహా (అశ్శంష్: 10,11) మనస్సును పవిత్రం చేసుకున్న వారే సఫలీకృతులగుదురు. మనస్సును చెడగొట్టుకున్న వారు వినాశమైపోయారు. ఫలహ్ అనగా సాగు చేయడం. వ్యవసాయాన్ని సాగు చేయడం తెలుసునా?. మనస్సును పవిత్రం చేసుకోవడం కూడ ఒక విధముగా సాగు చేస్తున్నట్లుగానే ఉండును. ప్రయత్నం అనేది మానవుని మనస్సును చెడుల నుండి, కఠినత్వం నుండి దూరం చేస్తూ విశ్వాసమనే సరైన విత్తనంను విత్తుటకు అనుకూలంగా మారుస్తుంది. ఆ తరువాత ఆ మొక్క పెరిగి పెద్దది అగుటకు సహకరిస్తుంది. ప్రారంభ దశలో ఒక నిష్టాపరునికి పెద్ద పెద్ద సమస్యలు, కష్టాలను ఎదుర్కొవలసి ఉంటుంది కావున, అందుకే ఆ ప్రక్రియను సాగుతో పోల్చడం జరిగింది. రెండవ చోట ఈ విధముగా తెలుపడం జరిగింది. ఖుతిలల్ ఖర్రాసూన, ల్లజీన హుంఫి ఘమ్రతిన్ సాహూన్ (అజ్జారియాత్ 11,12). అల్లాహ్ తాలా అవిశ్వాసుల స్థితిని తెలియ పరుస్తున్నాడు. ఊహాగానాలు చేయువారు నాశనమైరి. వారు తమ ఎమరుపాటులో పడివున్నారు. ఘమ్ర అనగా ఒత్తిడి చేయునట్టి వస్తువు. అది ఎదుగనివ్వదు. పంటకు కూడ ఒత్తిడి కలుగును. దానిని బెరికి అంటారు. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. ఊహాగానాలు చేయువారు నాశనమైపోయారు. ఈ సూక్తి ద్వారా ఒక ఉదాహరణను ఇస్తూ విశ్వాసులను హెచ్చరిండం జరుగుతుంది. అనగా ఇలాంటి ఒత్తడితోకూడిన ఊహాగానాలను వీడనంత వరకు వారు విజ్ఞతతో కూడిన కార్యసాధన జరుగదు. పైగా వారు దూరదృష్టి గలవారని పిలువబడరు. దానిని హత్య అని ఎందుక న్నారనగా, ఆ స్థితి కనికరమైన స్థితి. ఒక విధముగా వారే కర్తలు. తమను తామే నాశనం చేసుకున్నవారు. కొందరు మానవులలో అనుమానతత్వం ఉంటుంది. వారు విజ్ఞతతో, దూరదృష్టితో ఆలోచించరు, వారు కేవలం అనుమానాలతో, ఊహాగానాలతో పనులు చేస్తుంటారు. దానినే వారు తమ ఘనతగా భావిస్తుంటారు. కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంపూర్ణ గుణగణాలను తెలియపర్చడమే లక్ష్యముగా నేను ఇక్కడ ఇదంతయు వివరిస్తున్నాను. వారొక సంపూర్ణ మానవులు. ఇతరులు వారి నుండి వారి గుణగణాలను అలవర్చుకున్నారు. ఒకరు ఒక గుణాన్ని అలవర్చు కుంటే మరొకరు మరొక గుణాన్ని అలవర్చుకున్నారు. అలా ఒకరు మరొకరిపై ఒక్కొక్క విషయంలో ప్రాధాన్యతను సంతరించుకున్నారు. రైతు తన పంటలో మొలిచిన బెరికి ఏ విధముగా వేరు చేయునో అదే విధముగా ప్రతి ఒక్క మానవుడు తన అంతరంగికములో ఉన్నటు వంటి చెడును విడనాడాలి. లేనిచో బెరికిని వేరుచేయనిచో పంట రాని విధముగానే, అతడు ఇతర సద్గుణాలను కూడ కోల్పోవలసి వచ్చును.

### యాచించడం మానవుని ధర్మం, ఆమోదించడం దైవధర్మం.

యాచించడం మానవుని ధర్మం. ఆమోదించడం దైవధర్మం. అర్థం చేసుకోని వారు మరియు నమ్మకం లేనివారు అసత్యులు. నేను ఇచ్చినటు వంటి పిల్లవాడి ఉదాహరణ ద్వారా దుఆ యొక్క తత్వం పూర్తిగా అర్థమవుతుంది. దయాగుణం, కరుణాతత్వం రెండు వేరు లక్షణాలు కావు. కావున ఒకదానిని విడిచి మరొక దానిని కోరుకున్నచో అది నెరవేరదు. దయాగుణ విశిష్టత ఏమనగా అది కరుణాతత్వం నుండి ప్రయోజనం పొందునట్టి స్వభావంను మనలో కల్గించాలి. అలా కానిచో వారు అనుగ్రహ తిరస్కరులగుదురు. ఇయ్యాక నఅబుదూ యొక్క అర్థం కూడ ఇదే. అనగా నీవు అనుగ్రహించినట్టి సాధాన, సామాగ్రితోనే మేము నిన్ను ఆరాధిస్తాము. ఒక్కసారి నాలుకను చూడండి. అది నరాలు మరియు మొత్తటి మాంసంతో చేయబడింది. ఒకవేళ అలా తయారు చేయకపోయినచో మనం మాట్లాడేవారము కాదు. అలాంటి నాలుకను మనస్సులోని మాటలను కూడ వెల్లడిస్తూ దుఆలు యాచించుటకే తయారు చేయబడింది. ఒకవేళ మనం మన ఈ నాలుక ద్వారా దుఆలు చేయు పనిని తీసుకొననిచో అది మన మూగత్వం అనబడుతుంది. ఎన్నో రకాల భయంకర జబ్బులు గలవు. ఒకవేళ అవి ఒక్కసారి మన నాలుకను తాకినచో మన నాలుక పని చేయడమే మానివేయును. చివరికి మానవుడు మూగవాడగును. కావున మనకు నాలుకను ప్రసాదించిన అతనిది ఎంతటి దయాగుణం. అదే విధముగా చెవులకు కూడ ఏమైన సంభవించినచో మనకు ఏమి వినబడదు. అదే విధముగా మన హృదయం కూడ. మనలో ఉన్నటు వంటి భక్తి పారవశ్యములు, ఆలోచన అవగాహన శక్తులు ఒకవేళ జబ్బున పడినచో ఆ శక్తులన్ని వ్యర్థమైపోవును. పిచ్చివారి శక్తులు ఎలా వృధా అయిపోతాయే ఒక్కసారి వారిని చూడండి. కావున ఇలాంటి పరిస్థితులలో మనం దేవుడు అనుగ్రహించిన అనుగ్రహాలకు ప్రాధాన్యత నివ్వకూడదా?. అల్లాహ్ తాలా తన సంపూర్ణానుగ్రహంతో అనుగ్రహించిన ఆ అవయవాల శక్తులను వృధా చేసుకున్నచో నిస్సందేహముగా మనం అతని అనుగ్రహాలను తిరస్కరించిన వారలము అగుదుము. కావున మనశక్తి సామర్థ్యములను వదిలిపెట్టి కేవలం దుఆలు చేసుకుంటూ కూర్చున్నచో అట్టి దుఆలు మనకు ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేవు. ఎందుకనగా మనం మొదట అనుగ్రహించిన వాటినే సద్వినియోగ పర్చుకోనప్పుడు తరువాత అనుగ్రహించువాటిని ఎప్పుడు సద్వినియోగ పర్చుకుంటాము. ఎప్పుడు ప్రయోజనం పొందుతాము?.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 114-117, ఖాదియాన్ 2018).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సోదరీమణులారా! హక్కుల విషయములో ఇస్లాం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించెనని మనలోని ప్రతి ఒక్కరికి తెలుసు. హక్కుల విషయమును వీడినచో సంతాన సంస్కరణ విషయము గురించి మనము చర్చించుకొన్నచో సంతానపు ప్రారంభ సంస్కరణ విషయము గురించి స్త్రీ తన సహజ శక్తి, తమ శారీర పరిస్థితుల వలన పురుషుని గురించి చాలా ఎక్కువ బాధ్యత కలిగియున్నది. ఈ కారణము వల్లనే స్త్రీ ఉనికి నిశ్చయముగా జాతి కొరకు చాలా గొప్ప, గర్వ కారణము. ఈ కోణములో ప్రతి విలువలు గల మానవుని పుష్పములు అభిమానముతో తమ తల్లులు, తమ సోదరీమణుల పాదములలో పడవలెను. మన భావి తరాలు అల్లాహ్ తఆలా ఒడిలో ప్రగతి చెంది, యవ్వనమునకు చేరినప్పుడు అల్లాహ్ తఆలా ప్రేమలో మరణించుటకు కూడ వెనుకాడకుండా యుండుటకు వారిని బాల్యము నుండే సంస్కరించు కర్తవ్యము అహ్మదీయ తల్లులమైన మనపై గలదు. దైవ ప్రేమ మన సంతానములో ఏర్పడుటకు అన్నిటికంటే ముఖ్యమైన విషయము నమాజ్ అనగా సామూహిక నమాజ్ సలుపుటయే. కనుక మనము మన పిల్లలలో బాల్యము నుండే నమాజ్ ఉత్సాహము, నమాజ్ సలుపు తియ్యదనము చూపించవలెను. వారిని బాల్యము నుండే మనము అల్లాహ్ తఆలా తో జోడించవలెను. బాల్యము నుండే అల్లాహ్ తఆలా ప్రేమ వారిలో పుట్టించవలెను. ఇందుకు మన బాలుడు మాటలను అర్థము చేసుకునే వయసుకు చేరినప్పుడు ఈ వస్తువు నీకు అల్లాహ్ తఆలా బహుకరించెనని వారికి చెప్పుట ఎంతో ముఖ్యము.

నమాజ్ సలుపు ఆదేశమిచ్చుచు మన యజమాని హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఆదేశించిరి.

"హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కథనము ప్రకారము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రళయ దినమున అన్నిటి కంటే ముందు నమాజ్ గురించి మానవులతో ప్రశ్నోత్తరాలు జరుగును. ఇవన్ని మంచిగున్నచో అతడు సఫలుడై అతడు మోక్షము పొందును. ఈ లెక్క చెడిపోయినచో అతడు విఫలుడై నష్టమునకు గురగును. అతని అనివార్య కర్మలలో ఏమైనా తగ్గినచో అల్లాహ్ తఆలా ఇట్లనును. నా దాసుని కొన్ని అదనపు కర్మలు కూడ యున్నవి. వాటిని లెక్కించుము. అదనపు కర్మలున్నచో వాటి ద్వారా అనివార్య కర్మలను పూరించును. ఇదే విధముగా అతని మిగతా కర్మల పరిశీలన జరుగును." (బుఖారి కితాబ్ మవాఖీతుస్సలాత్)

నమాజ్ ప్రాముఖ్యత, పిల్లలకు బాల్యము నుండే నమాజ్ అలవాటు వేయుట గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"మిగతా అన్ని విషయములు పిల్లలకు నేర్పుతారు. కాని ధార్మిక విషయము గురించి చెప్పబడినచో ఇప్పుడే ఏమవసరము, పెద్దగై నేర్చుకొనునని అంటారు. ఇది చాలా ఘోర తప్పిదము. బాలునికి ఇంకా మంచి చెడు తెలియకముందే, ఇప్పుడే చదువుటకు పంపకూడదని వైద్యులు సూచించినా తల్లిదండ్రులు అతన్ని పాఠశాలకు పంపుతారు....ఆలోచనా వయసుకు చేరకముందు కూడ బాలుని మొదడులో కొన్ని విషయములు నాటుకుపోవాలని వారు కోరుకుంటారు. కాని నమాజ్ గురించి మాత్రము బాలుడు యుక్త వయసుకు చేరినప్పుడు నేర్చుకుంటాడు, ఇంకా బాలుడే కదా అని అంటారు. నమాజ్ కొరకు బాలున్ని నిద్రలేపమని అన్నచో బాలుని నిద్ర చెడిపోవునని అంటారు. కాని పరీక్ష కొరకు ఉదయం పర్యవేక్షకుడు వచ్చుచున్నచో రాత్రంత జాగారము చేయిస్తారు. పర్యవేక్షకుని వద్దకు వెళ్ళుటకు ఎంతో వ్యాకులత చూపుతారు. కాని అల్లాహ్ తఆలా వద్దకు పంపుటకు నిద్రలేపాలని ఆలోచించరు. వాస్తవానికి బాలునికి బాల్యములో ధర్మము నేర్పించవలెను. బాల్యములో ధర్మము నేర్పించనివారి పిల్లలు పెద్దగైన తరువాత కూడ ధర్మము నేర్చుకోరు. కాని ఇబ్బంది ఏమనగా ప్రపంచ పనులకు సూచించబడిన యుక్త వయసు ధర్మము కొరకు సూచించరు. బాల్యములో పిల్లవాడు వస్తువులను చెడగొట్టినచో అతన్ని కోప్పబడుతారు. కాని అల్లాహ్ తఆలా ధర్మమును చెడగొట్టినచో ఏమియును అనరు. ధర్మము నేర్చుకొను వయసు బాల్యమని తల్లిదండ్రులు అర్థము చేసుకోనంత వరకు, మా ప్రభావము బాల్యము నుండే పిల్లలపై పడునని తల్లిదండ్రులు అర్థము చేసుకోనంత వరకు పిల్లలు ధార్మికులు కాలేరు. స్త్రీలు కూడ పురుషుల ఆలోచన ప్రకారము నడవనంత వరకు పిల్లలు ధార్మికులు కాలేరు. ఎందుకనగా పురుషులు ఎల్లప్పుడు పిల్లలతో యుండలేరు. పిల్లలు ఎక్కువగా తల్లులతోనే యుంటారు. ధార్మికురాలైన తల్లులు కూడ పిల్లలకు ధార్మికత నేర్పడం లేదని మనము చూడవచ్చును. నమాజ్‌కు వేళైనప్పుడు బాలుడు నిద్రించుచున్నచో ఇంకా నిద్రించనివ్వమని అంటారు. పిల్లల సంస్కరణ బాల్యము నుండే చేయాలని తల్లులు అర్థము చేసుకోనంత వరకు సఫలము లభించనే లభించదు. కావున మొదటి ఉపదేశమేమనగా పిల్లల సంస్కరణ బాల్యము నుండే చేపట్టగలరు. బాల్యములోనే వారికి ధార్మికతను నేర్పగలరు. తద్వారా వారు ధర్మమును పాటంచువారగుదురు."

(అల్ ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి పుట 127, 128)

మన ప్రియ ఇమామ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ విషయము గురించి మనకు సూచించుచు ఇట్లనిరి.

"ఈ కాలములో శ్రమించే తల్లులు తమ పిల్లలతో ఐదు లేదా ఐదున్నర సంవత్సర వయసులోనే పవిత్ర ఖుర్ఆన్ పూర్తిగా చదివించుచున్నారు. పిల్లలను మూడు లేదా మూడున్నర సంవత్సర వయసులోనే పాఠశాలకు పంపాలని అధిక తల్లులు కోరుకుంటారు. పంపుతారు కూడ. పిల్లలు ఈ వయసులో వాక్యములు కూడ జోడించగలరు. వ్రాయగలరు. కాని నమాజ్, ఖుర్ఆన్ నేర్పాలని, చదివించాలని చెప్పినచో ఇంకా పిల్లవాడే అని అంటారు. హదీసులో హిషామ్ బిన్ సాద్‌తో ఇట్లు కథనము గలదు. వారు హమాద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఖబీర్ గారింటికి వెళ్లిరి. బాలుడు నమాజ్ చదవడం ఎప్పుడు మొదలు పెట్టాలని అడిగిరి. వారిట్లనిరి. ఒక వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఈ విషయము ప్రశ్నించెను. అప్పుడు హుజూర్ ఇట్లనిరి. బాలుడు కుడి హస్తము ఎడమ హస్తములో తేడాను గుర్తించడం మొదలు పెట్టినప్పుడు అతనికి నమాజ్ గురించి ఆదేశించగలరు."

(సునన్ అబూదావూద్ కితాబుస్సలాత్)

నమాజులు సలుపుట గురించి ఒక అహ్మదీ తల్లి కర్తవ్యములను సూచించు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఐదు పూటల నమాజ్‌ను విధించెను. వాటిని తగిన రీతిలో సలుపవలెను. తమ పిల్లలు నమాజ్ చేయుచున్నారా లేదా అని వారిని పర్యవేక్షించగలరు. తల్లిదండ్రులు నమాజ్ చదువుచున్నచో పిల్లలు వారంతట వారే దీనిని అలవర్చుకొందురు. ఏది ఏమైన్పటికి హదీసులో వచ్చినట్లు స్త్రీలు తమ భర్త గృహాలకు పర్యవేక్షకులు. ఇంట్లో గల ధనము, సామాగ్రితో పాటు తన భర్త సంతానమును పర్యవేక్షించుట, రక్షించుట కూడ వారి పెద్ద బాధ్యత. వారి సంతానమును, తన సంతానమును అల్లాహ్ తఆలా సాన్నిహిత్యము పొందుటట్లు తీర్చిదిద్దవలెను. పిల్లలను గమనించుచుండవలెను. గృహములో ఏడు సంవత్సరముల వయసు నుండి నమాజ్ సలుపు అలవాటు పిల్లలకు వేయవలెను. పది సంవత్సరములకు చేరినచో వారు నమాజ్ చేయాలని బాధ్యులుగా చేయవలెను. పిల్లలు నమాజ్‌కు అలవాటు పడినచో వారు ఇతర అనేక దుష్టత్వముల నుండి దూరముండు అనుగ్రహము పొందగలరు. పెద్దగైన తరువాత పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి, విశ్వవిద్యాలయములకు వెళ్లి, మిత్రులతో కలిసి కూర్చొని యుక్తవయసులో కొన్ని అసభ్య మాటలు లేదా వృథా, అనవసర విషయములను నేర్చుకుంటారు. ఇందుకే పిల్లలను సంస్కరించు అత్యంత గొప్ప బాధ్యత తల్లిపైనే గలదు. **(14వ పేజీలో చూడుము)**

నమాజ్ సలుపువారు దుష్టత్వములలో పడరని మనకు అల్లాహ్ తఆలా తెలిపెను. ఒక చోట అతడిట్లనెను.

اِنَّ الصَّلٰوۃَ تَنۡہٰی عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡکَرِ (العنکبوت:46) (అల్ అన్కబూత్:46)

అనగా నిశ్చయముగా నమాజ్ అన్ని సిగ్గుమాలిన, ఇష్టము లేని విషయముల నుండి నివారించును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. "మా పిల్లలు హద్దులు దాటుచున్నారు, సమాజముతో వారు ప్రభావిత మగుచున్నారని నాతో భేటి అగుటకు వచ్చినప్పుడు తల్లులు ఫిర్యాదు చేస్తుంటారు. (10వ పేజీలో చదువుము)

# జుమా ప్రసంగము

నేడు ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి). వీరు అన్సార్ తెగ ఖజ్రజ్ వంశమైన బనూ హారిస్ బిన్ ఖజ్రజ్‌కు చెందిన వారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి)బైఅతె అఖ్బ లో పాల్గొన్నారు. వీరు బనూ హారిస్ బిన్ ఖజ్రజ్ తెగకు నాయకత్వం వహించేవారు. వీరి ఉర్ఫ్ అబూ ముహమ్మద్ కాగా మరి కొందరు అబూ రవాహ, అబూ అమర్ అని కూడ పిలుచుకునేవారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) బదర్ , ఉహద్, ఖందఖ్, హుదేబియా, ఖైబర్, ఉమ్రతుల్ ఖజాతో పాటు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొన్నారు. చివరికి వీరు (రజి) మౌతా యుద్ధములో వీరమరణం పొందిరి. మౌతా యుద్ధ సైన్యాధికారులలో వీరు (రజి) కూడ ఒక సైన్యాధికారి.

హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నేను అనార్యోగముతో ఉన్నప్పుడు నా తల్లి నాతో ఓ నా పర్వతమా! ఓ నా ఆసరా! అని అనసాగెను. అప్పుడు నేనొక దేవదూతను చూచితిని. అతడు.... ఒక లోహపు గదను పట్టుకొని  నీ తల్లి నీ గురించి పలికిన మాటలు అనగా నీవు నా పర్వతానివి! నీవు నా ఆసరావు! అని అనినవి నిజమైనవేనా? నీవు అలాంటి వాడివేనా? అని ప్రశ్నించెను. ఇవి అన్యారాధనకు చెందిన పదాలు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) మరల ఇట్లనిరి. ఒకవేళ నేను అలాంటి వాడినే అని సమాధానమిచ్చినచో అతడు నన్ను ఆ గదతో  కొట్టేవాడు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌతా యుద్ధములో హజ్రత్ జైద్ బిన్ హార్స(రజి)ను సైన్యాధికారిగా నియమించిరి. ఆపై  ఒకవేళ  వీరు అమరులైనచో హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్(రజి) సైన్యాధికారిగా నియమితులగుదురు. ఒకవేళ హజ్రత్ జాఫర్(రజి) కూడ అమరుడైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) నాయకుల గుదురు. ఒకవేళ అబ్దుల్లాహ్(రజి) కూడ అమరులైనచో ముస్లిములు తమకు నచ్చిన వారిని నాయకునిగా ఎన్నుకోవలెనని సూచించిరి.

హజ్రత్ అయిషా రజియల్లాహు తఆలా అన్హా ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ జైద్ బిన్ హార్స, హజ్రత్ జాఫర్, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అమరులైన విషయం తెలిసినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌లో కూర్చొని వుండిరి. ఆ సమయంలో హుజూర్ (స) ముఖములో గల బాధ, దుఃఖము స్పష్టముగా కనిపించసాగెను.

ఒక సారి మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట రమజాన్ నెలలో తీవ్రమైన ఎండలో బయలుదేరాము.  ఎండ ఎంత తీవ్రముగా ఉన్నదనగా మేము మా చేతులను ఎండ నుండి కాపాడుకొనుటకు మా తలలపై అడ్డుగా పెట్టుకునేవారము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ తప్ప మాలో మరెవరు ఉపవాసము లేరు.

ముందుగా తెల్పినట్లు ఇప్పుడు నేనొక మృతుని గురించి ప్రస్తావింతును. వీరు మన వైద్యులు గౌ॥ డాక్టర్ లతీఫ్ అహ్మద్ ఖురైషీ గారు. మన్జూర్ అహ్మద్ ఖురైషీ గారి కుమారులు. 19 జనవరి 2020 తేదీన మధ్యాహ్నము ఒకటింటికి తమ గృహములో 80 సం॥ల వయసులో సహజ మరణము పొందిరి. انا للہ وانا الیہ راجعون.  అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు.  భారతదేశంలోని అజ్మీర్ షరీఫ్‌లో వీరు జన్మించారు.

వారి సతీమణి కొద్ది రోజుల క్రితం మృతి చెందిరి. ఆమె మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తె. నేను వారి గురించి గత జుమాలో ప్రస్తావించి, వారి జనాజ నమాజ్  కూడ చదివించాను. రెండు రోజుల తర్వాత అనగా సతీమణి మరణించిన 15 రోజుల తర్వాత వీరు కూడ మృతి చెందిరి. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు.

అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! క్షమించు గాక! వారి పిల్లలకు కూడ సహనము, స్థైర్యము ప్రసాదించు గాక! వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగింతురు గాక! వారి తల్లి తీవ్ర అనారోగ్యముతో వున్నారు. అల్లాహ్ తఆలా వారిని కూడ కరుణించి, అనుగ్రహించు గాక! (ఆమీన్).

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ.24 జనవరి 2020 ( 24 సులహ్ 1399 హి.ష)  తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి). హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) తండ్రి పేరు రవాహ బిన్ సాలబ కాగా, వారి తల్లి పేరు కబ్శ బిన్తె వాఖిద్ బిన్ అమర్. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్ వంశమైన బనూ హారిస్ బిన్ ఖజ్రజ్‌కు చెందిన వారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి)బైఅతె అఖ్బ లో పాల్గొన్నారు. వీరు బనూ హారిస్ బిన్ ఖజ్రజ్ తెగకు నాయకత్వం వహించేవారు. వీరి ఉర్ఫ్ అబూ ముహమ్మద్ కాగా మరి కొందరు అబూ రవాహ, అబూ అమర్ అని కూడ పిలుచుకునేవారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 235, అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008).

అన్సార్‌కు చెందిన ఒక వ్యక్తి ఇట్లు ఉల్లేఖించెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) మరియు హజ్రత్ మిఖ్దాద్ (రజి)ల మధ్య సోదరభావంను నెలకొల్పిరి.  వీరు(రజి) నబీ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవవాణి లేఖకుడని ఇబ్నే సఅద్ పేర్కొనిరి. (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ సంపుటి 4, పుట73, అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) బదర్ , ఉహద్, ఖందఖ్, హుదేబియా, ఖైబర్, ఉమ్రతుల్ ఖజాతో పాటు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొన్నారు. చివరికి వీరు (రజి) మౌతా యుద్ధములో వీరమరణం పొందిరి. మౌతా యుద్ధ సైన్యాధికారులలో వీరు (రజి) కూడ ఒక సైన్యాధికారి.

ఒక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనుచుండగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో జుమా ప్రసంగం ప్రసంగించు చుండిరి. ఖుత్బాలోనే హుజూర్ (స) కూర్చోండని అదేశించగా, ఆ ఆదేశము వినిపించిన వెంటనే వీరు (రజి) మస్జిద్ బయట నిలబడియున్న చోటనే కూర్చొనిరి. ఖుత్బా ముగించిన తర్వాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయము తెలియగా హుజూర్ (స) ఇట్లు దుఆ చేసిరి:

زادك الله حرصا على طواعة الله وطواعة رسوله

అనగా  అల్లాహ్ విధేయత, అతని ప్రవక్త విధేయత పట్ల నీలో ఉన్నటువంటి కోరికను అల్లాహ్ మరింత పెంచునుగాక!. హదీసు పుస్తకాలలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి)గురించి కూడ ఇలాంటి సంఘటనయే మనకు లభిస్తుంది. వారిని గూర్చి ప్రస్తావించబడిన ఈ సంఘటనను ఒక జుమా ప్రసంగంలో కూడ నేను ప్రస్తావించాను. అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి)ను గురించి కూడ ఇలాంటి ఉల్లేఖనమే గలదు. వారు కూడ బయటనే కూర్చున్నారు. ఆదేశం వినపడగానే తలుపు వద్ద కూర్చున్నారు. అలా కూర్చున్న స్థితిలోనే

మెల్లమెల్లగా మస్జిద్‌లోకి ప్రవేశించారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) జిహాద్ కోసం అందరి కంటే మొదలు బయలు దేరేవారు, అందరి కంటే చివరిగా తిరిగి ఇంటికి చేరుకునేవారు. హజ్రత్ అబూ దర్దా (రజి) ఇట్లనిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి)ను గూర్చి ప్రస్తావించని రోజంటూ ఏదియును లేదు. వారు (రజి) నా ముందు నుండి వస్తున్నచో నా చాతిపై చెయ్యి వేసేవారు, అనగా ప్రతిరోజు వారు కలుసుకునేవారు. అయినప్పటికి కూడ వారిని గూర్చియే మాట్లాడుకునేవారు. వారి గురించే చెప్పుకునేవారు. మరల ఇట్లనిరి. అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) నన్ను కలుసుకొనుటకు ఎప్పుడు వచ్చినను, లేదా నాకు ఎదురుపడినను వారు నా చాతిపై చెయ్యి వేసేవారు. మరల హజ్రత్ అబూదర్దా (రజి) ఇట్లనిరి. వారు తిరిగి వెళ్ళుచున్నప్పుడు నా భుజాలపై చెయ్యి వాల్చి يا عويمر اجلس فلنؤمن ساعة ఓ ఉవైమిర్! విశ్వాస భరితాంశములను స్మరించుకొనుటకు కూర్చొనుము అని అనేవారు. అందుకు మేము కూర్చొని దేవుడు అవకాశమునిచ్చినంత వరకు దైవ స్మరణ చేసేవారము. అనంతరం ఓ ఉవైమిర్! ఇవి విశ్వాస సభలు అని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) అనేవారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 235-236, అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008). (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 34, అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2010) (సునన్ అబి దావూద్, కితాబుస్సల్వాత్, బాబ్ అల్ ఇమామ్ యుకల్లిముర్రజులు ఫి కుతుబతి హదీస్ 1091)

హజ్రత్ ఇమామ్ అహ్మద్ పుస్తకము కితాబుజ్జుహ్‌ద్‌లో ఇలా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) ఎవరినైనా కలిసినచో రండి! కొద్ది సేపు కూర్చోని మన పోషకుడిని మనము స్మరించుకుందాం అని పిలిచేవారు. దేవదూతలు గర్వపడే సమావేశముల పట్ల ఇబ్నె రవాహకు చాలా ఆసక్తి గలదు. అల్లాహ్ తఆలా అతనిని కరుణించుగాక! అని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేసినట్లు ఈ పుస్తకములోనే లిఖించబడింది.

హజ్రత్ అబూ హురైరహ్ (రజి) కథనము ప్రకారము నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. نعم الرجل عبدالله ابن رواحة అనగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) ఎంతో మంచి వ్యక్తిత్వం గలవారు. ఖైబర్ విజయము తర్వాత పండ్లు, పంటలను అంచనా వేయుటకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి)ను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌కు పంపిరి. ఒక సారి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) చాలా అనారోగ్యానికి గురై స్పృహ కోల్పోయిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పరామర్శించుటకు వెళ్ళిరి. ఆపై వారి కోసం ఇలా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఇతని నిర్ణయిత ఘడియలు పూర్తిగావించబడినచో ఇతనికి సౌలభ్యము కల్పించుము. అనగా మరణ సమయం ఆసన్నమైనచో ఇతనికి సౌలభ్యమును కల్పించుము. ఒకవేళ మరణ సమయము రాకున్నచో ఇతనికి స్వస్థత కల్పించుము. ఈ దుఆ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) జర్వం తగ్గి కొంత మెరకు ఉపశమనం లభించింది. ఫలితముగా తమ ఉపశమనంను గ్రహించిన హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నేను అనార్యోగముతో ఉన్నప్పుడు నా తల్లి నాతో ఓ నా పర్వతమా! ఓ నా ఆసరా! అని అనసాగెను. అప్పుడు నేనొక దేవదూతను చూచితిని. అతడు లోహపు గదా పట్టుకొని నిలబడి నువ్వు నిజానికి అలాంటి వాడివేనా? అని నన్ను ప్రశ్నించెను. అందుకు నేను అవునని సమాధానమివ్వగా అతడు ఆ గదాతో నన్ను కొట్టసాగెను.

వీరిని గూర్చి మరొక కథనముగా ఈ విధముగా గలదు. బహుశా ఈ కథనము చాలా వరకు సరైనదే అనిపిస్తుంది. ఆ దేవదూత లోహపు గదను పట్టుకొని నీ తల్లి నీ గురించి పలికిన మాటలు అనగా నీవు నా పర్వతానివి! నీవు నా ఆసరావు! అని అనినవి నిజమైనవేనా? నీవు అలాంటి వాడివేనా? అని ప్రశ్నించెను. ఇవి అన్యారాధనకు చెందిన పదాలు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) మరల ఇట్లనిరి. ఒకవేళ నేను అలాంటి వాడినే అని సమాధానమిచ్చినచో అతడు నన్ను ఆ గదతో కొట్టేవాడు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 417 అబ్దుల్లాహ్ బిన్ రవాహ దారుల్ ఫికర్ 2012).

వీరు ఒక పేరుగాంచిన కవి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరపున వ్యతిరేకుల దూషణలకు సమాధాన మిచ్చే కవులలో వీరొకరు. వారి కవితలో నుండి కొన్ని పంక్తులు ఈ విధముగా గలవు.

إِنِّي تَفَرَّسْتُ فِيكَ الْخَيْرَ أَعْرِفُهُ وَ اللهُ يَعْلَمُ أَنْ مَا خَانَنِي الْبَصَرُ
أَنْتَ النَّبِيُّ وَ مَنْ يُحْرَمْ شَفَاعَتَهُ يَوْمَ الْحِسَابِ فَقَدْ أَزْرَى بِهِ الْقَدَرُ
فَثَبَّتَ اللهُ مَا آتَاكَ مِنْ حَسَنٍ تَثْبِيتَ مُوسٰى وَنَصْرًا كَالَّذِي نُصِرُوا

నేను వారి(స) పవిత్రమైన ఉనికిలో అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచినే చూశాను. నా చూపు నన్ను మోసం చేయలేదనే విషయాన్ని అల్లాహ్ గ్రహించాడు.వారు (స) ప్రవక్త. ప్రళయ దినమున వారి సిఫార్సు పొందని వ్యక్తిని నిశ్చయముగా సృష్టి ధర్మము నాశనం చేయును. కావున అల్లాహ్ తాలా హుజూర్ (స)కు అనుగ్రహించిన విశిష్టతలను కొనసాగించును గాకా! మూసా (అ)కు పటిష్టత ఏర్పరచి ఇతర ప్రవక్తలకు సహకరించినట్లుగా హుజూర్ (స)కు కూడ సహకరించును గాకా!

ఈ పద్యములను విని ఒక సారి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం " ఓ ఇబ్నె రవాహ (రజి) అల్లాహ్ నీకు స్థిరత్వము ప్రసాదించుగాక!" అని దుఆ చేసిరి. హష్షామ్ బిన్ ఉర్వా ఇలా తెల్పిరి. అల్లాహ్ తాలా ఈ దుఆ వలన వారికి ఎంతటి అదృష్టాన్ని కల్పించాడనగా, వారు అమరులైనారు, స్వర్గ ద్వారములు వారి కొరకు తెరువబడినవి, వారు స్వర్గములో అమరత్వంతో ప్రవేశించారు.

ఇబ్నె సాద్ కథనమిట్లు గలదు. والشعراء يتبعهم الغاؤن (అష్షుఅరా: 225) అనగా కవులను మార్గభ్రష్టులు మాత్రమే అనుసరిస్తారు అను సూక్తి అవతరించినప్పుడు, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) నేను అల్లాహ్ తఆలా తెలిపిన إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ (అష్షుఅరా: 228) అనగా వారిలో విశ్వాసించిన వారు, సత్కర్మలు చేయువారు కాకుండా అనే సూక్తికి చెందిన వారిలో ఉన్నానని అల్లాహ్‌కు తెలుసునని అనేవారు.

మఅజముష్షుఅరా రచయిత ఇట్లు వ్రాసెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) ఇస్లాం కంటే పూర్వము నుండే మంచి గౌరవ మర్యాదలను కలిగి ఉండేవారు. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారి గౌరవ మర్యాదలు మిక్కిలి అధికమయ్యి గొప్ప స్థానమును ఏర్పర్చుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) ఒక పద్య పంక్తిని వ్రాసిరి. ఆ పద్య పంక్తియే అన్నిటి కన్న ఉత్తమమైన పంక్తి అని చెప్పుకో వచ్చును. ఆ పంక్తి వారి మనోభావాలను వ్యక్త పరచును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంబోధిస్తూ హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లనిరి.

لَوْ لَمْ تَكُنْ فِيهِ آيَاتٌ مُبَيِّنَةٌ كَانَتْ بَدِيهَتُهُ تُنْبِيكَ بِالْخَبَرِ

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వము గురించి స్పష్టమైన సంకేతములు, ప్రకాశవంతమైన మహిమలు లేకున్నను వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే వారి గొప్పతనమును తెలుపుటకు చాలును. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ లి ఇబ్నే అజర్ ఉస్కలాని సంపుటి 4, పుట 72-75, అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి)దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005) (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 236, అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 401, అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) మూర్ఖత్వపు కాలములోనే చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. . వాస్తవానికి ఆ కాలములో అరబ్‌లో అక్షరాస్యత చాలా తక్కువ వుండేది. బదర్ యుద్ధము ముగిసినప్పుడు విజయ సందేశము వినిపించుటకు బదర్ మైదానము నుండి మదీనాకు హజ్రత్ జైద్ బిన్ హార్స(రజి)ను, అవాలి భాగమునకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి)ను పంపిరి. అవాలి అనగా మదీనా కుపై భాగములో నున్న 4 మైళ్ళ దూరం నుండి 8 మైళ్ళ దూరం వరకు వ్యాపించి ఉన్నటు వంటి ప్రాంతము. ఆ ప్రాంతములో ఖబా మరియు ఇతర కొన్ని తెగల వారు జనజీవినం కొనసాగిస్తుండేవారు. హజ్రత్ సయీద్ బిన్ జుబైర్(రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెపై కూర్చొని మస్జిదె హరాంలో ప్రవేశించిరి. హుజూర్ (స) క్ర సహాయంతో అస్వద్ రాయిని ముద్దాడుచుండిరి. ఆ సమయంలో హుజూర్ (స) వెంట హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) హుజూర్ (స) ఒంటె ముకుతాడు పట్టుకొని, ఈ పద్యమును పాడుచూ ముందకు వెళ్ళుచుండిరి.

خَلُّوا بَنِی الْكُفَّارِ عَنْ سَبِيلِهٖ
نَحْنُ ضَرَبْنَاكُمْ عَلٰى تَأْوِيلِهٖ
ضَرْبًا يُزِيلُ الْهَامَ عَنْ مَقِيلِهٖ

వాటి అనువాదమిట్లు గలదు. ఓ అవిశ్వాసులారా! హుజూర్ (స) మార్గము నుండి తప్పుకోండి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చినందున, మీరు తలలు దాచుకునే చోటు లేకుండా మేము చేశాము.

హజ్రత్ ఖైస్ బిన్ అబూ హాసిమ్(రజి) ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) తోఇట్లనిరి. దిగి మా ఒంటెలను కదిలించుము. అనగా నీ పద్యముతో ఒంటెలు వేగంగా పరుగెత్తునట్లు చేయుమని అదేశించిరి. దీనినే హుద్ది అంటారు. అందుకు వారు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! నేను ఇలాంటి పద్యాలు పాడడం వదిలివేశాను అని సమాధానమిచ్చిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) విను, ఆచరించుము అని ఆదేశించిరి. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) ఈ పద్యమును పాడిరి.

يَا رَبِّ لَوْلَا أَنْتَ مَا اهْتَدَيْنَا
وَلَا تَصَدَّقْنَا وَلَا صَلَّيْنَا
فَأَنْزِلَنْ سَكِينَةً عَلَيْنَا
وَثَبِّتِ الْأَقْدَامَ إِنْ لَاقَيْنَا
إِنَّ الْكُفَّارَ قَدْ بَغَوْا عَلَيْنَا

దాని అనువాదమిట్లు గలదు. ఓ పోషకుడా! నువ్వు లేకున్నచో మేము సన్మార్గము పొందేవారము కాదు, దాన, ధర్మములు కూడ చేసే వారము కాదు, నమాజులు చదివే వారము కాదు. మాపై శాంతి, సంతృప్తిని అవతరింపజేయుము. మేము శత్రువులను ఎదురించినప్పుడు మాకు నిలకడ ప్రసాదించుము. ఎందుకనగా అవిశ్వాసులు మాపై దాడి చేస్తున్నారు. వఖీ ఇలా ఉల్లేఖించిరి. మరొక కథనములో ఈ పంక్తి అధికముగా పాడినట్లు గలదు.

وَإِنْ أَرَادُوا فِتْنَةً أَبَيْنَا

అనగా ఒకవేళ వారు అల్లరులు, అలజడులు సృష్టించుటకు ప్రయత్నించినచో మేము వాటిని వ్యతిరేకించెదము. అనగా మేము ఆ అల్లరులు, అలజడులు జరుగకుండా చూస్తాము. వాటిని నిలవరించుటకు ప్రయత్నించెదము. మరల కథకుడు ఇట్లనిరి. పద్యము చదివి వినిపించిన తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్ ! వీరిని కరుణించుము అని దుఆ చేసిరి. అందుకు విధిగావింపబడింది, ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ వలన ఈ కరుణ అనివార్యమయ్యెనని హజ్రత్ ఉమర్ (రజి) బలపర్చిరి.

హజ్రత్ ఉబాదహ్ బిన్ సామిత్(రజి) ఇట్లు తెలిపిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి)ను పరామర్శించుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చినప్పుడు హుజూర్ (స)పై గల గౌరవముతో వారు లేచి కూర్చోలేని స్థితిలో ఉండిరి. అందుకు హుజూర్ (స) నా సమాజములో ఎవరిని అమరులంటారో మీకు తెలుసా! అని ప్రశ్నించిరి. అందుకు ప్రజలు దైవమార్గంలో హతులైన ముస్లింలు అమరులని సమాధాన మిచ్చిరి. అప్పుడు హుజూర్ (స) అటులైనచో నా సమాజంలో అమరులు తక్కువగా ఉందురని తెలుపుచూ , దైవ మార్గములో హతుడైన ముస్లిమ్ అమరుడగును, కడుపు నొప్పితో మరణించువాడు అమరుడు, నీటిలో మునిగి మృతి చెందిన వాడు అమరుడు, ప్రసవ సమయములో మరణించిన స్త్రీ అమరులలో పరిగణించబడునని ఆ హజ్రత్ సల్లల్లా హు అలైహి వసల్లం వివరించిరి. ఇవన్నీ అమరుల రకాలు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 398-400 అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ముఅజముల్ బలదాన్ సంపుటి 4, పుట 187) (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 13, బాబ్ ఘజ్వయే బదర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ ఉర్వ బిన్ జుబైర్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌతా యుద్ధములో హజ్రత్ జైద్ బిన్ హార్స(రజి)ను సైన్యాధికారిగా నియమించిరి. ఆపై ఒకవేళ వీరు అమరులైనచో హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్(రజి) సైన్యాధికారిగా నియమితులగుదురు. ఒకవేళ హజ్రత్ జాఫర్(రజి) కూడ అమరుడైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) నాయకుల గుదురు. ఒకవేళ అబ్దుల్లాహ్(రజి) కూడ అమరులైనచో ముస్లిములు తమకు నచ్చిన వారిని నాయకునిగా ఎన్నుకోవలెనని సూచించిరి. యుద్ధానికి సైన్యము సిద్ధమై, ముందుకు వెళ్ళుచున్నప్పుడు ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సైన్యాధికారులకు వీడుకోలు పలుకుచూ వారి యోగక్షేమాల కొరకు దుఆలు చేసిరి. ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యాధ్యక్షులకు, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి)కు వీడుకోలు పలుకుచున్నప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) ఏడ్వసాగిరి. ఎందుకు ఏడుస్తున్నావు? అని ప్రజలు వారి(రజి)ని అడుగగా, వారు దేవుని ప్రమాణం! నాకు ప్రపంచమంటే ఏమాత్రం ఇష్టంలేదు. దానిని సాధించాలనే తాపత్రయం, తపన రెండు లేవు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తిని పఠించుచుండగా నేను విన్నాను. వ ఇన్ మిన్‌కుం ఇల్లా వారిదుహా కానా అలా రబ్బిక హత్‌మన్ మఖ్జియన్ (మరియం: 72). మీ(అన్యాయుల)లో నుండి ప్రతి ఒక్కరు తప్పక దానిలో దిగనున్నాడు అనగా నరకంలో. కావున నేను వైకుంఠపురాన్ని నిచ్చెన ద్వార దాటుచున్నప్పుడు నా పరిస్థితి ఎలా ఉండునో నాకు తెలియదు, అందుకే రోదిస్తున్నానని సమాధానమిచ్చిరి. ఈ సూక్తికి ముందు నరకమును గూర్చిన ప్రస్తావన గల సూక్తి గలదు. అందుకే వారికి భయమేసింది. కాని వాస్తవానికి తదుపరి సూక్తిలో విశ్వాసునికి, అల్లాహ్ మార్గములో వీరమరణం పొందువారికి ఇలాంటి స్థితి ఉండదని ఎంతో స్పష్టముగా తెలియజేయడం జరిగింది. మొత్తానికి అల్లాహ్ మీకు సహాయమునందించును, అతడు మిమ్ములను క్షేమముగా మా వద్దకు తిరిగి తీసుకవచ్చును అని దుఆలుచేస్తూ వారికి వీడుకోలు పలికారు.

తఫ్సీరే సఘీర్ అనుబంధంలో ఈ విషయం లిఖించబడి యున్నది. తఫ్సీరే కబీర్‌లో రెండు విధాలుగా గలదు. మొదట ఇది విశ్వాసుల కొరకు కాదు, కేవలం అవిశ్వాసుల కొరకే అని గలదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని అహదీస్‌ల ద్వారా ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా విడమర్చి తెలిపారు. దాని సారంశము ఈ విధముగా గలదు. పైగా ఈ సారంశమే తఫ్సీరే సఘీర్ అనుబంధములో కూడ గలదు. " నరకం రెండు రకాలని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా తెలుస్తుంది. ఒకటి ఈ ప్రపంచపు నరకం, రెండవది పరలోకపు నరకం. ప్రతి వ్యక్తి నరకంను దాట వలసి ఉంటుంది అనే సూక్తికి విశ్వాసులు కూడ నరకంలో పడవేయుదరని అర్థం కాదు. విశ్వాసులు ఈ ప్రపంచములోనే నరకయాతనను అనుభవించెదరు అనునదే ఆ సూక్తి అర్థం. అనగా అవిశ్వాసులు వారిని రకరకాలుగా వేదించెదరు. అంతేగాని పవిత్ర ఖుర్‌ఆన్ దృష్ట్యా ఒక విశ్వాసి పరలోకములో నరకంలో పడవేయబడునని ఎక్కడ పేర్కొనబడలేదు. ఎందుకనగా పవిత్ర ఖుర్‌ఆన్ విశ్వాసులను గూర్చి లా యస్‌మ ఊన హసీసహా అని తెలుపుచున్నది. అనగా విశ్వాసులు నరకం నుండి దాని అరుపులు కూడ వినిపించ నంత దూరముగా ఉండెదరు. కావున విశ్వాసులు నరకం నుండి వెళ్ళుదురనగా వారు ఈ ప్రపంచములో ఎన్నో విధాలుగా నరకయాతనను అనుభవించెదరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జ్వరాన్ని కూడ ఒక రకమైన నరకమని తెల్పినారు. ఇట్లనిరి. అల్ హుమ్మ హజ్జు కుల్లి మూమినిన్ మిన న్నారి. అనగా విశ్వాసికి వచ్చునట్టి జ్వరము నరకపు అగ్నిలోని ఒక భాగమే." (తఫ్సీరే సఘీర్ అనుబంధము మరియం అధ్యాయము సూక్తి 72)

మొత్తానికి ఇక్కడ కొద్దిగా వివరణాత్మకముగా తెలియజేయడం జరిగింది. అల్లాహ్ తాలా శత్రువుల దుష్టత్వము నుండి మిమ్ము రక్షించుగాకా! అని ముసల్మానులు, విశ్వాసులు దుఆలు చేస్తూ వారికి వీడుకోలు పలికిరి. ఆ సమయంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి) ఈ పద్య పంక్తులను పాడి వినిపించిరి.

لَكِنَّنِي أَسْأَلُ الرَّحْمَانَ مَغْفِرَةً وَ ضَرْبَةً ذَاتَ فَرْغٍ يَقْذِفُ الزَّبَدَا
أَوْ طَعْنَةً بِيَدَیْ حَرَّانَ مُجْهِزَةً بِحَرْبَةٍ تُنْفِذُ الْأَحْشَاءَ وَالْكَبِدَا
حَتّٰى يَقُولُوا إِذَا مَرُّوا عَلٰى جَدَثِي يَا أَرْشَدَ اللهُ مِنْ غَازٍ وَ قَدْ رَشَدَا

అనగా నేను దయామయుడైన అల్లాహ్‌తో క్షమాపణ యాచిస్తున్నాను. పెద్ద గాయము చేయునట్టి, నురుగు వస్తున్న తాజా రక్తము పారించు నట్టి ఖడ్గ దాడి చేయుటకు, రక్త దాహముతో పేగులను చీల్చుచూ కాలేయం నుండి బయటికి వెళ్ళు బర్చితో దాడు చేయు అనుగ్రహమును నేను అల్లాహ్ నుండి కోరుచున్నాను. ప్రజలు నా సమాధి వద్ద నుండి వెళ్ళుచున్నప్పుడు యుద్ధములో పాల్గొను ఓ వ్యక్తి! అల్లాహ్ నీకు మేలు కలిగించు గాక! అని దుఆ చేయవలెను. అందుకు అల్లాహ్ అలాగే మేలు కలిగించవలెను.

అనంతరం హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారికి వీడ్కోలు పలికిరి. అలా సైన్యము యుద్ధ మైదానం వరకు చేరుకుంది. సిరియాలో హిజాజ్ వైపు ఉన్నటు వంటి బిల్కాయి నగరానికి సమీపంలో మఅన్ అను ప్రాంతము గలదు. ఈ సైన్యము అక్కడికి చేరుకోగా హర్కిల్ రాజు ఒక లక్ష రోమన్ సైన్యంతో మరో లక్ష్య అరబ్‌ల సైన్యంతో మాఅబ్ అనే ప్రాంతములో విడిది చేసిన సమాచారం లభించింది. మఅబ్ కూడ సిరియా దేశంలోని బిల్కా నగరానికి సమీపంలో ఉన్నటు వంటి నగరం. ముసల్మానులు రెండు రోజుల వరకు మఅన్ నగరంలో విడిది చేసి అధిక సంఖ్య గల శత్రువుల సమాచారంను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేయుటకు ఒక రాయబారి పంపాలని నిశ్చయించుకొనిరి. అనగా శత్రువు సైన్యం అధికముగా ఉన్నది కావున మరే విధమైన సహాయం చేకూరుతుందా లేదా మరేదైన నూతన ఆదేశం వెలువడుతుందా? తెలుసు కొనుటకు పంపదలిచిరి. కాని హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) ముసల్మానులలో ధైర్యాన్ని నింపి, వారిని ఉత్సాహపర్చిరి. ఫలితముగా ముసల్మానులు మూడు వేల సంఖ్యలో ఉన్నప్పటికి ముందుకు వెళ్ళి బల్కాయి నగరానికి సమీపంలో ఉన్నటు వంటి మషారిఫ్ నగరానికి అనగా రోమియన్ సైన్యానికి సమీపంనకు చేరుకొనిరి. సిరియా దేశంలో మషారిఫ్ పేరు మీద అనేక నగరాలు గలవు. వాటిలోఒకటి హౌరాన్ నగర సమీపంలో గలదు. మరొకటి డెన్మార్క్‌కు సమీపంలో ఉండగా, వేరొకటి బిల్కాయి నగరానికి సమీపంలో గలదు. ఆ తరువాత ముసల్మానులు అక్కడి నుండి మౌతా వైపు ప్రయాణించిరి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 237, అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008) (తఫ్సీరే సఘీర్ మరియం అధ్యాయము సూక్తి 72, పుట 390) (ఉసదుల్ ఘాబా మఅరుఫతు స్సహాబ (అనువాదం) సంపుటి 5, పుట 247, ప్రచురణ మీజానుల్ ఉర్దు బాజార్ లాహోర్ ) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 179, 37, 153-154)

హ్జ్రత్ అనస్(రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ జైద్(రజి), హ్జ్రత్ జాఫర్(రజి), హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) అమరులైన విషయము ప్రజలకు తెలిపిరి. హుజూర్ (స) వద్దకు అప్పటి వరకు వీరి అమరత్వంనకు చెందిన సమాచారంను ఎవరు తీసుకరాలేదు. రాయబారి రాక ముందే హుజూర్ (స) వారికి ఈ విషయం తెలియజేసిరి. హుజూర్ (స) ఇలా తెల్పిరి. జైద్(రజి) పతాకము తీసుకొనెను, అతడు అమరుడయ్యెను. అనంతరం జాఫర్(రజి) తీసుకొనెను, అతడు కూడ అమరుడయ్యెను. అనంతరం అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) తీసుకొనెను, అతడు కూడ అమరుడయ్యెను. అలా తెల్పుచున్నప్పుడు హుజూర్ (స) కన్నీరు కార్చుచుండిరి. అనంతరం అల్లాహ్ ఖడ్గములలోని ఒక ఖడ్గము పతాకమును తీసుకొనెను. తుదకు అల్లాహ్ అతని ద్వారా విజయము నొసంగెను. (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వాయే మౌతా, మిర్ అర్జి ష్షామ్, హదీస్ 4262).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు హ్జ్రత్ జైద్ బిన్ హార్సా (రజి), హ్జ్రత్ జాఫర్(రజి) మరియు హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి)లు వీరమరణం పొందిన విషయం అందినప్పుడు నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విషయాన్ని వివరించుటకు నిలబడిరి. ఆ తరువాత హ్జ్రత్ జైద్ (రజి) నుండి హుజూర్ (స) ఇలా ప్రస్తావించిరి.

اَللّٰهُمَّ اغْفِرْ لِزَيْدٍ، اَللّٰهُمَّ اغْفِرْ لِزَيْدٍ، اَللّٰهُمَّ اغْفِرْ لِزَيْدٍ، اَللّٰهُمَّ اغْفِرْ لِجَعْفَرٍ وَلِعَبْدِ اللهِ ابْنِ رَوَاحَةَ

ఓ అల్లాహ్! జైద్‌ను కరుణించుము. ఓ అల్లాహ్ ! జైద్‌ను కరుణించుము. ఓ అల్లాహ్! జైద్‌ను కరుణించుము. ఓ అల్లాహ్! జాఫర్ మరియు అబ్దుల్లాహ్ బిన్‌రవాహ్‌లను కూడ కరుణించుము. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 34, జైదుల్ హుబ్బి బిన్ హార్సా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హ్జ్రత్ అయిషా రజియల్లాహు తఆలా అన్హా ఇలా ఉల్లేఖించిరి. హ్జ్రత్ జైద్ బిన్ హార్స, హ్జ్రత్ జాఫర్, హ్జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అమరులైన విషయం తెలిసినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్‌జిద్‌లో కూర్చొని వుండిరి. ఆ సమయంలో హుజూర్ (స) ముఖములో గల బాధ, దుఃఖము స్పష్టముగా కనిపించసాగెను. (సునన్ అబి దావూద్, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఇజ్లిసూ ఇందల్ ముసీబతూ హదీస్ 3122)

హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మౌతా యుద్ధమును గూర్చి వివరిస్తూ ఈ విధముగా తెల్పిరి. గతంలో హ్జ్రత్ జైద్ ప్రస్తావనలో ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. కాని ఇక్కడ కూడ ఆ ఘటనను సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించెదను. హుజూర్ (రజి) ఇలా పేర్కొనిరి.

" ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ జైద్(రజి)ను ముస్లిం సైన్యానికి సైన్యాధక్షునికిగా నియమిస్తూ ఈ విధముగా తెల్పిరి. ప్రస్తుతం నేను జైద్‌ను సైన్యాధికారిగా నియమించుచున్నాను. ఒకవేళ జైద్ (రజి) యుద్ధంలో వీరమరణం పొందినచో జాఫర్ (రజి) సైన్యానికి సైన్యాధికారిగా వ్యవహరించును. ఒకవేళ వీరు కూడ యుద్ధంలో వీరమరణం పొందినచో అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) సైన్యాధికారిగా వ్యవహరించును. ఒకవేళ వీరు కూడ యుద్ధంలో వీరమరణం పొందినచో ముసల్మానులు ఏకగ్రీవంగా ఎవరిని ఎన్నుకొందురో వారే సైన్యాధికారిగా వ్యవహరించెదరు. హుజూర్ (స) ఈ విధముగా మార్గదర్శకాల నిస్తున్నప్పుడు ఒక యూదుడు కూడ హుజూర్ (స) వద్ద కూర్చొని యుండెను. ఆ సమయంలో ఆ యూదుడు హుజూర్ (స)ను నేను ప్రవక్తగా విశ్వసించడం లేదు. ఒకవేళ మీరు సత్యమైన ప్రవక్తయే అయినచో ఈ ముగ్గురు ప్రాణాలతో తిరిగి రారు. ఎందుకనగా ప్రవక్తల నోటి వాక్కులు తప్పకుండా పూర్తి గావించబడుతాయి అని తన అభిప్రాయమును తెలియ జేసెను. ఆ తరువాత అతడు హ్జ్రత్ జైద్ (రజి) వద్దకు చేరుకొని ఒకవేళ మీ ప్రవక్త సత్యవంతుడే అయినచో మీరు ప్రాణాలతో తిరిగి రారు అని అనెను. అందుకు హ్జ్రత్ జైద్ (రజి) నేను ప్రాణాలతో వస్తానో, రానో ఈ విషయం దేవునికి తెలుసు. కాని మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం సత్యవంతులే అని సమాధాన మిచ్చిరి." అనగా విశ్వసించకున్నను ఆ యూదుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాక్కు నెరవేరుననే నమ్మకాన్ని కల్గియున్నాడు. కాని కొందరు విశ్వసించని వారు మాత్రం చాలా హంగామా చేస్తుంటారు. మరల హుజూర్ (రజి) ఇలా పేర్కొనిరి. " దైవికముగా ఆ ఘటన అదే విధముగా పూర్తిగావించబడింది. ముందుగా హ్జ్రత్ జైద్ (రజి) వీరమరణం పొందెను, ఆ తరువాత హ్జ్రత్ జాఫర్ (రజి) సైన్యాధికారిగా వ్యవహరించగా వారు కూడ వీరమరణం పొందిరి. తరువాత అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) సైన్యాధికారిగా వ్యవహరించగా వారు కూడ వీరమరణం పొందిరి. సైన్యం భయంతో చెల్లాచెదురవుచుండగా, కొందరు ముసల్మానుల సలహా మెరకు హ్జ్రత్ ఖలిద్ బిన్ వలీద్ (రజి) పతాకమును చేతపట్టుకొని సైన్యపు బాధ్యతలను నిర్వహించసాగిరి. చివరికి అల్లాహ్ తాలా వారి (రజి) ద్వారానే ముసల్మానులకు విజయంను ప్రసాదించెను. అలా వారు (రజి) సైన్యాన్ని క్షేమముగా తీసుకవచ్చిరి." (ఫరీజయే తబ్లీఘ్ మరియు అహ్మదీ ఖవాతీన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 18, పుట 405-406)

ఇప్పుడు నేను మీ ముందు ప్రస్తావించబోవుచున్న కథనము గతంలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఈ కథనము ద్వారా మనకు అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) వినయ, విధేయతలు, ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి ఉన్నటువంటి ప్రేమాభిమానాలను తెలియజేస్తున్నాయి. అందుకే ఈ కథనాన్ని మరల మీ ముందు ప్రస్తావించదలిచాను.

హ్జ్రత్ ఉర్వ ఇలా ఉల్లేఖించిరి. హ్జ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) ఈ కథనమును వారికి ఈ విధముగా తెల్పిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గాడిదపై స్వారి అయిరి. ఆ గాడిదపై తొట్టె ఉండెను. దాని క్రింద

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హ్జ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

ఫిదఖ్ దేశపు చద్దరు కూడ గలదు. హుజూర్ (స) తమ వెనుక ఉసామాను కూర్చొన బెట్టుకొనిరి. హుజూర్ (స) హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌ను పరామర్శించుటకు బనూ హారిస్ బిన్ ఖజ్రజ్ తెగ వారి వద్దకు వెళ్ళుచుండిరి. ఇది బదర్ యుద్ధం కంటే ముందు జరిగిన ఘటన. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులు, అవిశ్వాసులు, యూదులు కలసి మెలసి కూర్చున్న ఒక గుంపు దగ్గరి నుండి వెళ్ళసాగిరి. అందులో అబ్దుల్లాహ్ బిన్ ఉబై కూడ యుండెను. అదే గుంపులో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి)కూడ వుండిరి. స్వారి వలన లేచిన ఆ దుమ్ముదూళి ఆ సమూహంపై పడగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై తన పంచెతో తన ముక్కును మూసుకొని "మాపై దుమ్ము లేపకుము" అని అనెను. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అస్సలాము అలైకుమ్ తెలిపి, స్వారి దిగి, వారిని అల్లాహ్ వైపు ఆహ్వానించిరి. వారికి ఖుర్‌ఆన్ చదివి వినిపించిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఓ వ్యక్తి! ఇది మంచి పద్ధతి కాదు. నువ్వు చెప్పుచున్నది నిజమైనను దాని ద్వారా మా సమావేశానికి ఆటంకం కల్గించకుము. నువ్వు నీ నివాసానికి వెళ్ళుము, అక్కడికి వచ్చిన వారికి నువ్వు వినిపించుము అని సూచించెను. తక్షణమే హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ (రజి) నిలబడి, ఓ దైవ ప్రవక్తా! మీరు మా సమూహముల వద్దకు రండి, ఈ బోధనలు మాకు ఇష్టమే అని విన్నవించుకొనిరి. ఆ సమయంలో వారు(రజి) ఎవరికి భయపడలేదు, ఎవరి గురించి పట్టించుకోలేదు. ఆ తరువాత అక్కడ తగాద కూడ మొదలయ్యింది. కాని ఇది వారి(రజి) వ్యక్తిత్వం. ( సహి ముస్లిం కితాబుల్ జిహాద్ వస్సిర్, బాబ్ ఫి దుఆ అన్నబియ్యా సల్లల్లాహు అలైహి వసల్లం .. హదీస్ 1798).

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి అనుచరులతో కూడిన ఒక బృందాన్ని ఒక చోటుకు పంపిరి. ఆ బృందములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) కూడ పాల్గొనిరి. అది జుమా రోజు. బృంద సభ్యులందరు ఆ రోజు ఉదయాన్నే బయలుదేరారు. కాని వీరు మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్వర్యంలో జుమా నమాజ్ సలిపి వారిని చేరుకుందునని భావించిరి. తరువాత వారు (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్వర్యంలో నమాజ్ సలుపుచుండగా హుజూర్ (స) వారిని చూసి, ఏ కారణం చేత నీవు నీ బృంద సభ్యులతో వెళ్ళలేదు? అని ప్రశ్నించిరి. అందుకు వారు నేను మీతోపాటు జుమా నమాజ్ సల్పిన తరువాత వారిని చేరుకోవాలనే ఆకాంక్ష నాలో ఉన్నందున ఇలా చేశాను అని సమాధానమిచ్చిరి. అందుకు ప్రతి సమాధానముగా హుజూర్ (స), బృంద సభ్యులు బయలుదేరి నందున వారికి లభించిన పుణ్యఫలమును నీవు భూమండలంపై ఉన్నదంతయు ఒకవేళ ఖర్చుచేసినను అందుకోలేవని తెల్పిరి. (సునన్ తిర్మిజి, అబువాబుల్ జుమఅతి, బాబ్ మాజాఅ ఫి సఫరి యౌముల్ జుముఅతి, హదీస్ 527).

నేను పంపిన బృంద లక్ష్యము ఈ జుమా నమాజ్ కంటే అధికమైనది. మార్గ మధ్యలో కూడ మీరు జుమా సల్పుకోవచ్చును కదా?.

హజ్రత్ అబూ దర్దా ఇట్లు ఉల్లేఖించిరి. ఒక సారి మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట రమజాన్ నెలలో తీవ్రమైన ఎండలో బయలుదేరాము. ఎండ ఎంత తీవ్రముగా ఉన్నదనగా మేము మా చేతులను ఎండ నుండి కాపాడుకొనుటకు మా తలలపై అడ్డుగా పెట్టుకునేవారము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ తప్ప మాలో మరెవరు ఉపవాసము లేరు. (సహి ముస్లిం కితాబుస్సియామ్, బాబ్ తఖయ్యిర్ ఫి సియ్యామ్ వల్ ఫిత్రూ ఫి సఫరి హదీస్ 1122).

హజ్రత్ మిర్జాబషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. "మదీనాలో చేపట్టిన మొట్టమొదటి నిర్మాణ కార్యక్రమము మస్‌జిద్ నబ్వీ నిర్మాణము. హుజూర్ (స) ఒంటే వచ్చి కూర్చున్న ప్రదేశం మదీనాకు చెందిన ఇద్దరు అనాథ ముస్లిం బాలలైన సొహైల్ మరియు సుహైల్ గార్లది. దాని సంరక్షణ బాధ్యతలు హజ్రత్ అస్‌అద్ బిన్ జరార (రజి) చేపట్టుచుండిరి. ఇదొక పాడుపడిన భూమి. అందులో కొన్ని చోట్ల ఖర్జూర చెట్లు ఉండగా మరి కొన్ని చోట్ల పాడుబడిన కట్టడాలు ఉండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ భూమిని మస్జిద్ కొరకు మరియు తమరి గృహాల కొరకు ఇష్టపడిరి. ఫలితముగా 10 దీనార్‌లకు అనగా సుమారు 90 రూపాయలకు ఆ భూమిని కొనుగోలు చేయడం జరిగింది. ఆ భూమిని సమాంతరం చేసి ఖర్జూరపు చెట్లను నరికివేసి మస్జిద్ నిర్మాణంను ప్రారంభించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా దుఆలు చేస్తూ మస్జిద్‌కు శంకుస్థాపన చేసిరి. ఖుబా మస్జిద్‌లో పనిచేసినట్లు అనుచరులు తాపీ మేస్త్రీలు, కూలీలుగా పని చేసిరి. అందులో అప్పుడప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ పాల్గొనేవారు. అనుచరులు ఇటుకలు మోయుచు అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) పలికిన ఈ పంక్తిని చదివేవారు.

هٰذَا الْحِمَالُ لَا حِمَالَ خَيْبَرَ    هٰذَا اَبَرُّ رَبَّنَا وَاَطْهَرَ

అనగా ఈ భారం పశువులపై మోసుకొచ్చే ఖైబర్‌కు చెందిన వ్యాపార భారం కాదు. ఓ మా సంరక్షకుడా! ఇది నిష్టాపరత, పవిత్రతలతో కూడిని భారం. దీనిని మేము నీ ప్రీతి కొరకు మాత్రమే మోయుచున్నాము. కొన్ని సందర్భాలలో అనుచరులు పనులు చేస్తూ అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి) గారి ఈ పద్య పంక్తిని కూడ చదువేవారు.

اللهم ان الاجر اجر الاٰخرة    فارحم الانصار والمهاجر

అనగా ఓ అల్లాహ్! నిజమైన ప్రతిఫలము పరలోక ప్రతి ఫలమే. నువ్వు నీ అనుగ్రహముతో అన్సార్, ముహాజిర్లను కరుణించుము. అనుచరులు ఈ పద్యపంక్తిని చదివినప్పుడు కొన్ని సార్లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారితో పాటు చదివేవారు. ఈ విధంగా చాలా కాలము శ్రమించిన తర్వాత ఈ మస్‌జిద్ నిర్మాణము పూర్తిగావించబడింది. (సీరత్‌ఖాతమ్మునబీయ్యాన్ (స) పుట 269-270).

అబ్దుల్లాహ్ బిన్ రవాహ(రజి)కు చెందిన ప్రస్తావన ఇది. ఇప్పుడు నేనొక జనాజ నమాజ్‌ను చదువించాలి. మృతిని వివరాలు తెలుపాలి. కావున ఈ రోజు కేవలం ఒకే అనుచరుడిని గూర్చి ప్రస్తావించాను.

ముందుగా తెల్పినట్లు ఇప్పుడు నేనొక మృతుని గురించి ప్రస్తావింతును. వీరు మన వైద్యులు గౌ॥ డాక్టర్ లతీఫ్ అహ్మద్ ఖురైషీ గారు. మన్జూర్ అహ్మద్ ఖురైషీ గారి కుమారులు. 19 జనవరి 2020 తేదీన మధ్యాహ్నము ఒకటింటికి తమ గృహములో 80 సం॥ల వయసులో సహజ మరణము పొందిరి. انا للهوانا اليه راجعون. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. భారతదేశంలోని అజ్మీర్ షరీఫ్‌లో వీరు జన్మించారు. 1937 సం॥లో వీరి తండ్రి గారైన మన్జూర్ ఖురైష్ గారు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ హస్తమున బైఅత్ చేసిరి. వీరి తల్లి గౌ॥ మన్సూరహ్ బుష్రా గారు. వీరి తల్లి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మున్షి ఫయాజ్ అలీ కపూర్తల గారి కూమార్తె కూతురు. మరియు హజ్రత్ షేఖ్ అబ్దుర్రషీద్ మీరిట్ గారి కుమారుడి కూతురు. వీరు ఇంకా బ్రతికే వున్నారు. గౌ॥ ఖురైష్‌గారి తల్లిదండ్రులు పాకిస్తాన్ ఏర్పడినప్పుడు ప్రస్తానం చేసి లాహోర్‌కు వచ్చారు. ఇక్కడే వీరు 10వ తరగతి ఉత్తీర్ణులైనారు. 10వ తరగతిలో మంచి మార్కులను సాధించుకున్నారు. ఆ తరువాత కింగ్ ఎడ్వర్డ్ మెడికల్ కాలేజీలో ప్రవేశం పొందారు. వారి తగరతిలో వీరే అందరికన్న చిన్న వయస్సులోనే ఎం.బి.బి.ఎస్‌ను పూర్తి చేశారు. ఆ కాలేజీ ప్రిన్సిపల్ ఈ విషయాన్ని చాలా గర్వముగా తెలియజేశారు. 1961వ సం॥లో వీరు పై చదువుల కొరకు ఇంగ్లాండ్‌కు వచ్చారు. ఇక్కడ ముందుగా చిన్న పిల్లల జబ్బుల ఆంశంపై ప్రత్యేక డిప్లమా చేశారు, ఆ తరువాత ఎం. ఆర్. సి. పికి చెందిన డిగ్రిని సాధించారు. ఆ తరువాత యూవిల్ సోమెరిసెట్‌లో వీరికి కన్సల్టెంట్ ఉద్యోగం లభించింది. అక్కడ వీరు ప్రత్యేకించి హృదయ సంబంధిత వ్యాధులలో ప్రావీణ్యతను సాధించారు. 1968 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా మీరు మా వద్దకు ఎప్పుడు వస్తున్నారని డాక్టర్ గారిని అడిగిరి. మీరెప్పుడు ఆదేశిస్తే అప్పుడే వచ్చెదనని డాక్టర్ గారు

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|


దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

బదులిచ్చిరి. అందుకు మీరు రండి అని హుజూర్ (రహ) గారు కబురు పంపిరి. కావున వారు ఇంగ్లాండ్ వదలి రబ్వా చేరు కొనిరి. ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో వారు వైద్యులుగా నియమితులైరి. అక్కడ సుదీర్ఘ కాలము వరకు సేవలందించిరి. 11 జూలై 1983 తేదీన వారు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఫజ్లె ఉమర్ అసుపత్రిగా నియమితులైరి. 1987 వరకు ఆ బాధ్యతలను నిర్వర్తించిరి. 60 సం॥ల వయస్సు వచ్చే వరకు వారు ఫజ్లె ఉమర్ ఆసుపత్రి లో సేవలందించిరి. ఆగష్టు 20, 1998లో వీరు పదవి విరమణ పొందిరి. ఆ తరువాత 6 సెప్టెంబర్ 98లో మరల బాధ్యతలు స్వీకరించిరి. అలా 10 సెప్టెంబర్ 2000 వరకు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఫజ్లే ఉమర్ ఆసుపత్రిలో సేవలందించు భాగ్యమును పొందినారు. అలా వారు ఫజ్లే ఉమర్ ఆసుపత్రిలో సుమారు 30 సంవత్సరాల వరకు సేవలందించారు. డాక్టర్ లతీఫ్ ఖురైష్‌గారు జీవిత అంకిత డాక్టర్‌గానే కాకుండా ఖుద్దాముల్ అహ్మదియ్య కేంద్రీయ కార్యాలయం, అన్సారుల్లాహ్ కేంద్రీయ కార్యాలయంలో అనేక శాఖలలో కూడ సేవలందించారు. మొన్నటి వరకు కూడ వీరు ఒక ప్రత్యేక కార్యనిర్వాహక సభ్యుడిగానే ఉన్నారు. ఈ మధ్యలో కాలంలో వీరు రెండు సంవత్సరాల వరకు మజ్లిస్ ఇఫ్తాలో కూడ సభ్యులుగా సేవలందించారు. వీరు పాకిస్తాన్ ప్రజల కోసం "ఆరోగ్య సూత్రాలు" మరియు "ఆరోగ్యవంతమైన జీవితం." అనే రెండు పుస్తకాలను ప్రత్యేకంగా రచించారు. వారి సతీమణి కొద్ది రోజుల క్రితం మృతి చెందిరి. ఆమె మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తె. నేను వారి గురించి గత జుమాలో ప్రస్తావించి, వారి జనాజ నమాజ్ కూడ చదివించాను. రెండు రోజుల తర్వాత వీరు కూడ మృతి చెందిరి. అనగా సతీమణి మరణించిన 15 రోజుల తర్వాత వీరు కూడ మృతి చెందిరి. వీరి జ్ఞాపకార్థం వీరి భార్య ప్రస్తావనలోతెల్పినట్లుగా ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. వీరి కుమారుడు అతావుల్ మాలిక్ ఇట్లనిరి. నాకు తెలివి వచ్చినప్పటి నుండి తండ్రి గారు ఎన్నడు తహజ్జుద్ నమాజ్ వదిలి పెట్టలేదు. వివాహము జరిగిన మొదటి రాత్రి నుండే వారు తహజ్జుద్ నమాజ్ సలిపేవారని మా తల్లి మాకు తెలిపినది. అనగా సుమారు 50 సం॥ కంటే ఎక్కువ కాలం నుండి వారు ప్రతి రోజు తహజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా చదివినారు. తల్లిగారి చివరి జబ్బు సమయంలో కూడ మా తండ్రి గారు వారి పట్ల ఎంతో శ్రద్ధ చూపారు. డయాలసిస్ చేయించుటకు ఆసుపత్రికి తీసుకెళ్ళేవారు. అక్కడ కూడ చాలా గంటల పాటు ఎదురు చూసేవారు. విశ్రాంతి తక్కువ లభించేది. అయినా కూడ వారు ఏనాడు తహజ్జుద్ నమాజ్‌ను వీడలేదు. రోగులతో ఎంతో ప్రేమగా వ్యవహరించేవారు. పేదల పెన్నిది. సుదూర ప్రాంతాల నుండి రోగులు వారి వద్దకు వచ్చేవారు. మందులు పొందేవారు, ఆరోగ్యంగా ఉండేవారు. అనేక మంది రోగుల నుండి ఫీజు కూడ తీసుకునేవారు కాదు. కొన్ని సందర్భాలలో తన వైపు నుండే సహాయం చేసేవారు. స్వస్థత అల్లాహ్ చేతిలో ఉన్నదని ప్రతి ఒక్కరికి తెలిపేవారు. తన ముగ్గురు పిల్లలకు కూడ ప్రతి రోజు మీ వద్దకు వచ్చే రోగుల కోసం దుఆలు చేయండి అని సూచించేవారు. వారి కుమారుడు ఇట్లు తెలిపెను. నేను నా రోగులను గూర్చి దుఆ చేయండని మా తండ్రి గారిని కోరగా వారు మరుసటి రోజు ఫోన్ చేసి మీ రోగులు ఎలా ఉన్నారు? నేను వారి కోసం దుఆ చేశాను అని తెలుసుకునేవారు.

1969లో వీరు ఇంగ్లాండ్‌లో కన్సల్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు ప్రాపంచిక ప్రయోజనాలను, డబ్బును వదిలి వీరు కేవలం అల్లాహ్ పైనే నమ్మకాన్ని ఏర్పర్చుకున్నారు. ఆపై రబ్వాకు చేరుకున్నారు. ధార్మికముగా, ప్రాపంచికముగా అన్ని విధాలుగా అల్లాహ్ యే సహాయము అందించునని గట్టి నమ్మకాన్ని కల్గియుండేవారు, వారి పిల్లలకు ఉన్నత చదువులు కూడ అల్లాహ్ తాలాయే చదువించే ఏర్పాట్లు చేయునని విశ్వసించేవారు. ఫలితముగా అల్లాహ్ తాలా కూడ వారిని అనుగ్రహించెను. ఏనాడు కూడ వారికి ఆర్థిక సమస్యలు ఏర్పడలేదు.వారి పిల్లలు కూడ ఉన్నత విద్యను అభ్యసించారు. వారి ముగ్గురు పిల్లలు డాక్టర్లు. వారందరు ప్రస్తుతం అమెరికాలోఉంటున్నారు. ఖురైష్ గారు తమ తల్లిదండ్రులకు చాలా సేవ చేశారు. చివరి క్షణాల వరకు తల్లికి దగ్గరుండి అన్నం తినిపించేవారు, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవారు. వీరి తల్లి గారు ఇంకా బ్రతికే యున్నారని నేను ముందే తెలిపాను. ఆ తల్లి కూడ వీరి వద్దనే ఉన్నారు. మరల వారి కుమారుడు ఇట్లు తెలిపెను. నేను అమెరికాకు వెళ్ళుటకు, అక్కడి పరీక్షలో ఉత్తీర్ణత సాధించుటలో నా తండ్రిగారు నాకు చాలా సహకరించారు. పిల్లలమైన మాలో వారు ఎంతో స్ఫూర్తిని నింపేవారు. ప్రదర్శనకారిని పూర్తిగా అయిష్టపడేవారు. ఎల్లప్పుడు సాధారణ జీవితాన్నే జీవించుటకు ఇష్టపడేవారు, ప్రతి చిన్న మరియు పెద్ద పనులు ప్రారంభించుటకు ముందు ఖలీఫా గారికి దుఆ కొరకు ఉత్తరము వ్రాసేవారు, సలహాలు కోరేవారు.

వారి రెండవ కుమారులు డా॥ ముహమ్మద్ అహ్మద్ మహ్మూద్ ఖురైషి గారిట్లు తెలిపిరి. వీరిని గురించి ఖలీఫా సాలీస్ (రహ్మ) గారు "వీరు కేవలం వైద్యులు మాత్రమే కాదు, దుఆ చేసే వైద్యులు" అని కొనియాడారు. ప్రతి రోగి కొరకు దుఆ చేస్తారు. ప్రతి కాగితంపై మొదట బిస్మిల్లాహిర్రహ్మా నిర్రహీం వ్రాసి దాని క్రింద హువష్షాఫి అని వ్రాసేవారు. అదే విధముగా రోగుల కొరకు దుఆలు చేయమని, ఎందుకనగా స్వస్థత అల్లాహ్ చేకూర్చునని ఇతర డాక్టర్లకు కూడ సలహాలు ఇచ్చేవారు. చివరిలో వారిలా తెలిపారు. మా తల్లిగారి మరణం తరువాత షోర్‌కోట్ నుండి ఒక రోగి వచ్చెను. ఆ సమయంలో వీరు ఏదో పనిపై బయటకు వెళ్ళుచుండిరి. కారులో కూర్చున్నారు. కారు నుండి దిగి వచ్చి రోగిని చూసి మందులు వ్రాసి ఇచ్చిరి. అనేక మంది రోగులకు వారే స్వయముగా తమ డబ్బుతో మందులు కొనుగోలు చేసి ఇచ్చేవారు. వారి కుమార్తే ఇలా తెల్పిరి. ఒక మహిళ నాతో ఇలా తెలిపిరి. వారి తండ్రిగారికి గుండెపోటు వచ్చింది. ఇంట్లో వారు ఒంటరిగానే ఉండేవారు. ఈ విషయం తెలుసుకొని ఖురైష్ గారు అతని వద్దకు వెళ్ళి వైద్యం చేసి ఆ తరువాత వారి పిల్లలకు ఫోన్ చేశారు, వారి పిల్లలు ఇంటికి వచ్చేంత వరకు వీరు అక్కడే కూర్చొని యున్నారు గాని, అతనిని ఒంటరిగా వదిలి పెట్టి వెళ్ళిపోలేదు. ప్రతి సంవత్సరం ఇంగ్లాండ్ మరియు ఖాదియాన్ జల్సాలలో క్రమం తప్పకుండా పాల్గొనేవారు. చాలా శ్రమించేవారు. వారు ఎంతో ధైర్యముతో ఈ వృత్తిని చేపట్టారు. తల్లి మరణం తరువాత నాతో ఇలా అన్నారు. మీ తల్లిగారి విషయంలో నాకు అన్ని విధాలుగా సహకరించుము అని కోరెను. పని ముగించుకున్న తరువాత కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఎంతో సిగ్గు అనిపించింది. పని చేస్తున్నప్పుడు బిడ్డా ఈ పనిని తర్వగా పూర్తి చేయుము , నా వద్ద సమయం లేదని అనేవారు. ఆ సమయంలో నేను వారి మాటలను అంతగా పట్టించుకోలేదు. అలా ఎందుకు మాట్లాడుచున్నారనే విషయాన్ని నేను కూడ అడిగి తెలుసుకోలేక పోయాను. వారు తమ స్వప్నాలను గూర్చి మాకు చెప్పేవారు కాదు. కాని వారు తమను గురించి ఒక స్వప్నంను చూసిన విషయాన్ని తరువాత మా సోదరుడు నాకు తెల్పినాడు. వారు మరణించుటకు ఒక గంట పూర్వము కూడ అనగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఇంటికి అనుసంధాముగా ఉన్నటు వంటి క్లీనిక్‌లో రోగులను పరీక్షించారు. వజూ చేసుకొని మస్జిద్ ముబారక్‌లో నమాజ్ చేసుకోవాలని భావించారు, అందుకే ఇంట్లో మంచంపై కూర్చొని కాళ్ళకు ఉన్నటువంటి బూట్లను విప్పుచుండగానే వారికి ఒక్కసారిగా గుండేపోటు వచ్చింది. అలా వారు తమ దైవాన్ని చేరుకున్నారు.

పొరుగు వారితో కూడ ప్రేమానురాగాలతో వ్యవహరించేవారు. పొరుగు వారు కూడ వారి మంచి చెడులను చూసేవారు. కవిత్వం, గ్రాంథిక పరిజ్ఞానము పట్ల వారికి చాలా మక్కువ ఉండేది. దుర్రే సమీన్, కలామే మహ్మూద్,





దుర్రే అదన్ లోని పద్యాలను ఎంతో మధురంగా వినిపించేవారు. ఎన్నో క్యాసిట్లను కూడ వారు రికార్డు చేయించారు. మంచి కవిత్వాన్ని మెచ్చుకునేవారు. భాషా జిజ్ఞాసను కల్గియుండేవారు. సయ్యద్ హుస్సేన్ అహ్మద్ మురబ్బి సిల్‌సిలా గారు వారికి తోడు అల్లుడు.వారిట్లనిరి. డాక్టర్ గారు నాతో ఒకసారి ఇలా అన్నారు. డాక్టర్ గారు లండన్ నుండి జమాఅత్‌కు సేవలందించుటకు పాకిస్తాన్ కు వెళ్ళినప్పుడు వారు నేరుగా లాహోర్ నుండి రబ్వాలో రైలు దిగి ప్రైవేట్ సెక్రటరి గారి కార్యాలయమునకు చేరుకొనిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ గారు వారిని లోనికి పిలిచారు. హుజూర్ వారిని చేరుకున్నావా? అని ప్రశ్నించగా, అవును హుజూర్! నేను చేరుకున్నాను అని సమాధానమిచ్చారు. అప్పుడు హుజూర్ గారు నేను మీ ఇంటికి సున్నం, రంగులు వేయించి తాళం వేయించాను. మీరు నాజిర్ ఆలాను కలుసుకొని తాళం చెవి తీసుకొని, నిర్భయముగా నీ ఇంట్లో నీవు ఉండుమని ఆదేశించిరి. మరల వారిట్లు తెల్పిరి. నేను ఆ ఇంట్లోకి వెళ్ళి చూడగా ఇంట్లో రెండు మంచాలు ఉన్నాయి. ఆ తరువాత నేను మరి కొన్ని మంచాలను, ఇంటి సామాగ్రిని కొనుగోలు చేశాను. అందులో నివాసం ఉండడం ప్రారంభించాను. అంతేగాని వారు నేను ఫలాన దేశం నుండి వచ్చాను అని ఎలాంటి వేశాలు వెయ్యలేదు. వారు వెళ్ళిన మొదటి సంవత్సరపు జల్సాలోనే వారి ఇంటికి అతిథులు వచ్చారు. అప్పుడు వారు తమ ఇంటిని అతిథులకు ఇచ్చివేసి వారు వరిగడ్డిపై దుప్పటి పర్చుకుని పడుకునేవారు. వారు తమ మామాగారైన మౌలానా అబ్దుల్ మాలిక్ గారికి చాలా సేవలు చేశారు. వారి అత్తగారికి కూడ చాలా సేవలు చేశారు. హుస్సేన్ గారిట్లనిరి. డాక్టర్ గారు నాతో ఒకసారి ఈ విషయాన్ని తెలిపారు. ఒకసారి వారి తోటి డాక్టర్లు వారితో నీవు రబ్వా వంటి చిన్న చిన్న నగరంలో సేవలందిస్తున్నావు, నీకు జీతం ఎంత దొరుకుతుంది? అని అడిగారు. అందుకు వారు ఇలా సమాధానమిచ్చేవారు, నేను రబ్వాలో ఉండి ప్రాక్టీస్ చేస్తున్నందున వచ్చే జీతాన్ని మీరు అంచనా వేయలేరు. ప్రజలు కూడ ఊహించలేరు. ప్రజలు ఇచ్చునట్టి దుఆలకు ఎంతని విలువ కట్టగలము?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు, హజ్రత్ నవాబ్ ముబారక్ భేగం(రజి) గారు, సయ్యదా అమతుల్ హఫీజ్ భేగం (రజి) గార్లకు సేవ చేయు భాగ్యం లభించింది. హజ్రత్ ఖలీఫతుస్సాలీస్ (రహ్మ) మృతి చెందు సమయంలో కూడ వీరు హుజూర్ గారి వద్ద ఇస్లామాబాద్‌లోనే ఉన్నారు. అదే విధముగా వీరికి అనేక మంది మహాత్ములకు సేవ చేయు భాగ్యము లభించింది.

డాక్టర్ అబ్దుల్ ఖాలిఖ్ గారు ఈ విధముగా వ్రాసారు. పేదల వైద్యుడు ఈ నగరం నుండి వెళ్ళిపోయాడని వ్రాయడానికి ఎలాంటి సంశయపడవల్సిన అవసరం లేదని అనుటలో తప్పులేదు. వారు సుమారు 50 సంవత్సరాల వరకు ఈ ప్రాంతపు పేదలకు, నిర్భాగ్యులకు మతసామసర్యముతో సేవలందించారనడంలో ఎలాంటి సంశయం లేదు. వీరు ఆసుపత్రిలో చీప్ మెడికల్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్న సమయంలో అనేక పరికరాల కొనుగోలు కోసం స్వయంగా లాహోర్‌కు వెళ్ళేవారు. మార్కెట్‌లో ధరలను గూర్చి తెలుసుకొని తక్కువ ధరకు నాణ్యమైన పరికాలను కొనుగోలు చేసి తీసుకవచ్చేవారు. అలా ధరలు తెలుసుకోవడంలో రోజులు కూడ పట్టేవి. కాని జమాఅత్ ధనమును ఎంతోబాధ్యతతో ఖర్చుచేయాలని, పొదుపు చేయాలనే ప్రత్యేక తపన వీరిలో కనిపించును. ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్, ఎండోస్కోప్ వంటి శాఖలను కూడ వీరే ప్రారంభించారు. ప్రారంభములో కాలినడకన, ఆ తరువాత సైకిల్‌పై మహాత్ముల ఇంటికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల గృహాలకు వెళ్ళుచూ వారికి వైద్య సేవలందించేవారు. తగు జాగ్రతలు నేర్పేవారు. ఖలీఫాల దుఆల వలన ఫజలే ఉమర్ ఆసుపత్రి విజయవంతముగా కొనసాగుతుందని తెలిపేవారు, ఈ ఆసుపత్రిలో ఎన్నో అద్భుతాలను చూశానని కూడ తెలిపేవారు.

డాక్టర్ సుల్తాన్ ముభష్షీర్ గారు ఇలా వ్రాసారు. వారు ఫజలే ఉమర్ ఆసుపత్రిలో సుమారు 30 సం॥ వరకు సేవలందించారు. ఈ మధ్య కాలంలో వారిపై ఎన్నో ఇబ్బందులు కూడ ఎదురయ్యాయి. వాటన్నింటి ముందు ఈ దైవ విధేయుడు, సాధారణ స్వభావం గల వీరు తల వంచారు. గౌరవప్రదంగా ఆదర్శవంతముగా నిలుస్తూ దేవునియాచకుడిగా ఉండేవారు. సుల్తాన్ ముభష్షీర్ గారు నిజాన్నే వ్రాసారు. కొన్ని విషయాలు నాకు కూడ తెలుసును. నా దృష్టికి కూడ వచ్చాయి. ఎలాంటి ఫిర్యాదులు, అసహనంను చూపకుండా ఎదురుపడిన సమస్యలను, ఇబ్బందులను ఎంతో ఓర్పుతో ధైర్యంతో భరించారు. అల్లాహ్ తాలా కూడ వారికి చాలా అనుగ్రహించాడు. ఏనాడు కూడ పదవి దారులపై గాని, తన తోటి డాక్టర్లపై గాని, మరేవరిపై గాని ఎలాంటి ఫిర్యాదులు చేయలేదు. మరల డాక్టర్ సుల్తాన్ ముభష్షీర్ గారే ఈ విధముగా వ్రాసారు. కేవలం సంపన్నులకు గాని, గొప్పవారికి గాని మాత్రమే వారు వైద్యం చేయకుండా పేదలకు, సామాన్య ప్రజానికానికి కూడ వారు సేవలందించిన విషయం నాకు గుర్తుంది. ఇప్పుడు డాక్టర్ ముభష్షీర్ గారు ఒక విషయాన్ని తెలియజేస్తున్నారు. ఒకసారి మధ్యాహ్న సమయంలో డ్రైవర్ రహ్మత్ అలీ గారి శ్రీమతి అత్యవసర స్థితిలో ఆసుపత్రికి వచ్చారు. వెంటనే డాక్టర్‌గారిని నేను ఆసుపత్రికి రావాలని కోరాను. అందుకు డాక్టర్ గారు దారుల్ ఉలూమ్ షర్కిలో ఉన్నటు వంటి తమ గృహము నుండి కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుప్రతిలో కూడ వారికి ఇల్లు లేదు. ఈ వీధి ఆసుపత్రికి భిన్న దిశలో రబ్వా చివరిలో గలదు. అక్కడ వీరి గృహము గలదు, అక్కడి నుండి వెంటనే వచ్చారు. జమాఅత్ పట్ల చాలా విధేయత కల్గియున్నారు. ఎన్నో సార్లు మేము మా సీనియర్ డాక్టర్ల కోపతాపలకు గురై మనస్సు చిన్నది చేసుకొని అలిగి ఉన్నప్పుడు వీరు మాకు ప్రేమతో నచ్చజెప్పేవారు. అన్ని స్థితులలో మనం వ్యవస్థపట్ల, జమాఅత్ పట్ల సహనం, ఓర్పుతో విధయేతను కనబర్చాలని సూచించేవారు.

వీరి మరదలు గారి ఇరువురి కుమారుల వలీమా పంక్తి నిర్వహించబడు తేదికి ఒక రోజు ముందే వీరి శ్రీమతి షౌకత్ అలీ గారు మృతి చెందిరి. కావున వీరు వెంటనే వారి మరదలు ఇంటికి ఆ రోజే వెళ్ళి ఈ రోజు నా భార్య చనిపోయినది. అలా అని మీరు రేపు జరుగబోయే వలీమా పంక్తిని వాయిదా వేసుకోకుండా జరుపుకోండి అని తెలియజేసిరి. ఎందుకనగా వీరి భార్య పెళ్ళికొడుకు తల్లి ఇరువురు అక్కాచెల్లెలు. ఈ ఇద్దరు పెళ్ళి కొడుకులు హుస్సేన్ గారి కుమారులు. వీరి వలీమా పంక్తి జరుపుటకు ఏర్పాట్లు చేసుకొనుచుండిరి. అందుకే మీరు మీ కార్యక్రమాన్ని జరుపుకోండి అని చెప్పివచ్చిరి. అంతేగాని మీరు మీ కార్యక్రమాన్ని వాయిదా వేసుకోండి అని అడ్డుకోలేదు. ఆ తరువాత వారి కుమారుడు డాక్టర్ మహ్మూద్ గారు ఈ విధముగా తెలిపారు. నేను మా తండ్రిగారితో నేను విందు భోజనానికి వెళ్ళను, ఇంట్లోనే ఉంటాను అని తెలుపగా, అలా చేయకూడదు, దేవుని ప్రీతికి అనుగుణముగా మనంకూడ నడుచుకోవాలి అని నచ్చజెప్పిరి. ఆపై ఇలాంటి సమయంలోనే మానవుడు పరీక్షించబడుతాడు, కావున సహనం, అల్లాహ్ పై నమ్మకంను కల్గి అతని ప్రీతిని ఆశించాలని కూడ సూచించిరి. ఆ తరువాత వారు స్వయముగా తన కుమారుడితో కలసి భోజనానికి కూడ వెళ్ళారు. అంతేగాకుండా వలీమా పంక్తి పూర్తి అయ్యేంత వరకు వారి శ్రీమతి మరణంను గూర్చి ఎవరికి తెలియకుండా జాగ్రత పడ్డారు. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! క్షమించు గాక! వారి పిల్లలకు కూడ సహనము, స్థైర్యము ప్రసాదించు గాక! వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగింతురు గాక! వారి తల్లి తీవ్ర అనారోగ్యముతో వున్నారు. అల్లాహ్ తఆలా వారిని కూడ కరుణించి, అనుగ్రహించు గాక! (ఆమీన్).

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

(2వ పేజి తరువాత)
తల్లిదండ్రులు స్వయముగా తమ విశ్వాసములను దృఢపరచుకున్నచో, అల్లాహ్ తఆలా ఆదేశములను పూర్తిగా పాటించినచో, ప్రార్థన వైపు దృష్టి సారించినచో పిల్లలకు కూడ ఇది అలవాటగును. బాల్యము నుండే ఆప్యాయతతో ప్రార్థన చేయవలెను, నమాజ్ చదవాలని చెప్పినచో అల్లాహ్ తఆలా తరపున లభించు మార్గదర్శనము, ఆదేశమును పాటించు శుభము వలన పిల్లలు ఎన్నడు చేయిదాటి పోయేవారు కాదు. వయసు పెరిగిన కొద్ది, తెలివి తేటలు వచ్చిన కొద్ది, ఆలోచనా శక్తి పొందిన కొద్ది విశ్వాసములో ప్రగతి చెందేవారు. కావున మన సంతానమును రక్షించుకొనుటకు, తమను తాము రక్షించుకొనుటకు అల్లాహ్ తఆలా అనేక పద్ధతులను నేర్పించెను. మనము పాటించనిచో మన పొరపాటే అగును. తుదకు నేను అడిగిన తరువాత చాలా మంది తల్లిదండ్రులు క్రమం తప్పకుండా నమాజులు చదవరని తేలినది. కనుక ఈ విషయము గురించి చింతించగలరు, శ్రద్ధ చూపగలరు. తమను తాము కూడ రక్షించుకోగలరు. తమ సంతానమును కూడ రక్షించగలరు. తమ విశ్వాసమును కూడ రక్షించుకోగలరు. అల్లాహ్ తఆలా ఇష్టమైన దాసులలో చేరుటకు తమ సంతాన విశ్వాసములను కూడ రక్షించుకొనుము.

వేము నమాజులు చదువుతాము, పిల్లలను కూడ సంస్కరించుచున్నామని అయినను ఏ కారణము వలన లేదా నమాజులు చదివినను వారి సంస్కరణ సరిగ్గా జరగలేదో మాకు తెలియదని సాధారణంగా భార్యాభర్తలిద్దరు అంటారు. వాస్తవమేమనగా మన నమాజుల, విశ్వాస గట్టితనపు హక్కును మనము చెల్లించలేదు. కనుక ఇటు వైపు చాలా శ్రద్ధ చూపించవలసిన అవసరము గలదు. కొన్ని సార్లు తల్లిదండ్రులు బాల్యములో అవసరాన్ని మించి కఠినత్వము చూపుతారు. దీని వలన కూడ బాలుడు పెద్దగైన తరువాత చెడిపోవును. సంక్షిప్తముగా చెప్పాలంటే తాము కూడ తమ సంతానమున కూడ నమాజులను అలవర్చుకొనుట చాలా అవసరము. ఇప్పటికి తల్లిదండ్రులు స్వయముగా నమాజులు సలిపినచో పిల్లలు రాను రాను మీ దుఆల వలన సన్మార్గమును అవలంభింతురు. అహ్మదియ్యత్‌ను బాలుడు పాటించినచో లేదా అహ్మదియ్యత్‌ను పాటించిన ప్రతి ఒక్కరు ఇన్ షా అల్లాహ్ తప్పక ఒకప్పుడు పుణ్యములను ఆచరింతురు. విశ్వాసములను దృఢపరచుటకు పుణ్యములలో ముందంజ వేయవలసిన నిబంధన గలదు. పుణ్యములను ఆచరించుటకు అన్నిటికంటే ముఖ్యము అల్లాహ్ తఆలా ఆరాధనే. అతని సంపూర్ణ విధేయత అవసరము. సంపూర్ణ రీతిలో విధేయత వహించినచో సత్యముపై నిలిచేవారగుదురు. ప్రాపంచిక లాభము లేదా ప్రాపంచిక ప్రయోజనములు కలిగించు విషయములు మిమ్మలను అల్లాహ్ తఆలా ఆదేశముల నుండి దూరము చేయవు. ఫలానా చోట తప్పుడు మాటలు మాట్లాడి నేను ప్రాపంచిక లబ్ది పొందాలని మీకెన్నడు ఆలోచన కలుగదు. లేదా ఫలానా స్త్రీ నాతో మంచిగా వ్యవహరించలేదు అందుకే ఆమెను అపనిందకు గురిచేయాలని, ఆమె గురించి తప్పుడు మాటలు వ్యాపింపజేయాలని ఆలోచన రాదు. లేదా అత్తమామలతో కోపము వలన పొరపాటు మాటలు వారికి అంటగట్టాలని భావించరు. లేదా పిల్లల తప్పిదములను దాచుటకు వ్యవస్థ ముందు లేదా చట్టము ముందు తప్పుడు సాక్ష్యము ఇవ్వకూడదు. ఈ విషయములన్నియు ఒకరిలో యున్నచో అతని విశ్వాసము కూడ వృధా అయ్యెను. అందుకే విశ్వాసి కొరకు وَاجْتَنِبُوْا قَوْلَ الزُّوْرِ అనగా అబద్ధము నుండి దూరముండుమను ఆదేశము గలదు. మరల ఇట్లనెను. لَا يَشْهَدُوْنَ الزُّوْرَ అల్లాహ్ తఆలా ప్రత్యేక దాసుల గుర్తింపు ఏమనగా వారు అసత్య సాక్ష్యములు ఇవ్వరు."

(అల్‌ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 1 పుట 176, 178)

సోదరీమణులారా! మహిళల పాత్ర సమాజములో ఎంతో కీలకం. ఒక మహిళ ప్రాథమిక పాత్ర ఆమె గృహము నుండి మొదలగును. ఆమె అక్కడ ఒక భార్య, ఒక తల్లి స్థాయిలో లేదా ఇంకా వివాహము కానిచో భావి తల్లిగా తన పాత్ర పోషించును. సదా నిష్కాపరతను పాటించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు సూచించిరి. మహిళలు ఈ విషయమును అర్థము చేసుకున్నచో, దేవునితో భయపడినచో, నిష్కాపరత మార్గములను అనుసరించినచో సమాజములో వారొక విప్లవము సృష్టించగలరు. ఒక మహిళ తన భర్త గృహానికి పర్యవేక్షకురాలు. భర్త గృహములో లేనప్పుడు తమ పిల్లల సరియైన సంస్కరణ పట్ల అధిక శ్రద్ధ వహించుట ఆమె కర్తవ్యము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"గొప్ప ప్రామాణికమును పొందుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుట, దుఆ చేయుట ఒక ప్రాథమిక ఆయుధమని మన విశ్వాసము. అహ్మదీ తల్లులు ఈ విషయమును అర్థము చేసుకున్నచో భావి తరాలకు ఇది నమ్మకమగును. ఇందుకు అన్నిటి కంటే ముందు మహిళలు తమను ఆదర్శముగా నిలుపుకోవలెను. ఒక గొప్ప ఉదాహరణ స్థాపించుటకు ఐదు పూటల నమాజులు సలుపు వారై యుండుట చాలా కీలకమైన విషయము. అనంతరం మీ పిల్లలు కూడ క్రమం తప్పకుండా నమాజులకు అలవాటు పడినట్లు మీరు శ్రద్ధ చూపవలెను. పిల్లలు ఏడు సంవత్సరముల వయసునకు చేరినప్పుడు నమాజ్ చదవాలని వారిని గట్టిగా ఆదేశించవలెను. ఇదే విధముగా ప్రేమానురాగముతో తమ భర్తలు కూడ నమాజ్ చదివేటట్లు శ్రద్ధ చూపవలెను. మీరు తమ గృహములోని సభ్యులందరిని ఫజర్ నమాజ్ కొరకు నిద్ర లేపవలెను. కొందరు పురుషులు ఈ విషయము వలన అసంతృప్తికి గురి కావచ్చును. నమాజ్ కొరకు నన్ను లేపుటకు మీరెవరని కూడ అనవచ్చును. భయపడవలసిన అవసరం లేదు. భర్త ఉదయం నమాజ్ కొరకు లేచినచో తన భార్యను లేపవలెను, భార్య మొదటగా నిద్ర లేచినచో భర్తను లేపవలెనని అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆదేశము గలదు. కనుక పురుషులు అసంతృప్తికి గురి కాకూడదు, మహిళలు కూడ భయపడవలసిన అవసరం లేదు."
(అల్‌ఇజ్‌హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 219)

మరో సందర్భమున సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"నమాజులను రక్షించుకొనుట, పర్యవేక్షించుట మనము, మన సంతానమును పాపముల నుండి, తప్పుడు పనుల నుండి దూరముండుటకు నమ్మకముగా యుండును. మనము క్రమం తప్పకుండా నమాజులు సలిపినచో మేము కూడ క్రమం తప్పకుండా నమాజులు సలుపవలెననే ఆలోచన పిల్లలలో కూడ ఏర్పడును. మన తల్లిదండ్రులు దీనిని రక్షించుకున్నట్లే మనము కూడ దీనిని రక్షించుకోవలెను. మేము క్రమం తప్పకుండా నమాజులు సలుపవలెననే


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

ఈ విషయము ఆ పిల్లల మెదడులో నాటుకుపోయినచో, పాతుకుపోయినచో తల్లిదండ్రులు పిల్లల పట్ల సంతృప్తి చెందగలరు. అన్ని రకాల బహిరంగ అసభ్యత, పాపములు అన్ని వైపులా వ్యాపించిన ఈ పశ్చిమ సమాజములో తమ పిల్లలు కూడ దుష్టత్వమునకు పాల్పడవచ్చుననే చింతన ఎల్లప్పుడు యుండును. దుఆ కొరకు వ్రాస్తారు, అంటుంటారు కూడ. స్వయముగా వారు కూడ ప్రయత్నించుచుందురు. దుఆ కూడ చేస్తారు కావచ్చును.. ఈ పిల్లలను ఈ దుష్టత్వము, పాపముల నుండి రక్షించాలంటే అన్నిటి కంటే ముఖ్యము క్రమం తప్పకుండా నమాజులు సలుపుటయే. ఎందుకనగా ఇప్పుడీ పాపములు, మలినము నుండి రక్షించుటకు ఈ నమాజులు అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు నమ్మకము కలిగించుచున్నవి. అతడిట్లు తెలిపెను. إِنَّ الصَّلٰوةَ تَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ (అల్అన్కబూత్:46) అనగా నమాజ్ పాపములు, సిగ్గుమాలిన విషయముల నుండి నివారించును.

అనగా ఈ నమాజులను రక్షించినందున ఈ నమాజుల ద్వారా అల్లాహ్ తఆలా కూడ నమ్మకము కలిగించెను. ప్రత్యేకంగా నా వద్దకు వచ్చినందున ఇప్పుడిది నా బాధ్యత అయ్యెను. నేను కూడ ఈ ప్రాపంచిక మలినములు, సిగ్గుమాలిన విషయముల నుండి రక్షింతును. వారిని సత్కర్మలకు అలవర్చుతును, ధర్మనిష్ఠాపరతపై స్థాపింతును."

(అల్ ఇజ్హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 252)

అహ్మదీ మహిళలమైన మనందరిని ఉద్దేశించి మన ప్రియమైన హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా మరో సందర్భమున ఇట్లనిరి.

"జమాఅత్‌లో ఒక పెద్ద భాగముగా స్త్రీలున్నారు. కనుక తమ ప్రార్థనలు, సత్కర్మలు, సంతాన సంస్కరణ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుచు జమాఅత్ అభివృద్ధి, మంచి పేరుకు కారకులు కాగలరు. అల్లాహ్ తఆలా ఆదేశముల పేరున ఉపదేశము చేయబడినప్పుడు దానిని సదా మంచిగా వినగలరు. తరువాత వచ్చే వారు మొదటివారి వలె తమ కర్మలను మార్చుకున్నప్పుడే మొదటివారితో కలిసిపోవుదురను శుభవార్తతో లబ్ది పొందుదురు. మగ అనుచరులు, ఆడ అనుచరులను అనుసరించవలెను. కూర్చో అను పిలుపు వినగానే మస్జిద్ బయటనే కూర్చొని ఈ ఆదేశము అందరి కొరకు కావచ్చును, జీవితము నమ్మదగినది కాదు అనుకోకుండా నేనీ క్షణంలో మరణించినచో అవిధేయుడిగా మరణింతునని భావించి పాక్కుంటూ రావడం మొదలు పెట్టెను ఒక అనుచరుడు.

ప్రార్థన విషయమునకు వచ్చినచో స్త్రీలు కూడ పురుషుల కంటే వెనుక యుండేవారు కాదు. ప్రాణ త్యాగ సమయము వచ్చినప్పుడు స్త్రీలు తమ పిల్లల ప్రాణాలను సమర్పించిరి. నేడు కూడ అటువంటి స్త్రీలున్నారు. త్యాగము చేయుటకు తమ పిల్లల కానుకలు సమర్పించిన స్త్రీలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌లో కూడ యున్నారు. కనుక ఏదేని ఆదేశమివ్వబడినప్పుడు మీరు కూడ ఎలాంటి సాకులు వెతకకుండా, వక్రభాష్యము చెప్పకుండా అందిన ఆదేశము ప్రకారము నడుచుకోగలరు. అప్పుడే సంపూర్ణ విధేయులనబడుదురు. అప్పుడే చింతిన గలవారనబడుదురు. ఏదో ఒక్క ఆదేశమును పాటించనందున అవిధేయులలో గణింపబడకుండా యుందురు గాక!"

(అల్ ఇజ్హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 98)

మరో సందర్భమున మన ప్రియమైన అధినేత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ఏ వంశములలో తల్లులు పుణ్యస్త్రురాలుగా యున్నారో, క్రమం తప్పకుండా నమాజులు సలుపుతారో, జమాఅత్ వ్యవస్థకు విధేయులుగా యున్నారో, సభలు, సమావేశములలో క్రమం తప్పకుండా హాజరవుతారో, అన్ని రకాల సంస్కరణ కార్యక్రమాలలో తమ పనులను వీడి భాగస్వాములౌతారో, జమాఅత్ వ్యవస్థ పట్ల సంపూర్ణ విధేయత వహిస్తారో, అన్నిటిని మించి తమ పిల్లల కొరకు దుఆలు చేస్తారో ఇటువంటి గృహముల పిల్లలు సహజంగానే ధర్మము వైపు ఆసక్తి కలిగియుంటారు. తల్లిదండ్రుల పట్ల కూడ విధేయులై యుంటారు. కనుల తల్లిదండ్రులు స్వయముగా తమ పిల్లల కొరకు ఆదర్శులుగా యుండుట ఎంతో ముఖ్యమైన విషయము."

(అల్ ఇజ్హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 3)

అమ్మాజాన్ సంస్కరణ పద్ధతిని తెలుపుచు సయ్యిద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"హజ్రత్ ఉమ్ముల్ మొమినీన్ సయ్యదహ్ నుస్రత్ జహాం బేగం రజియల్లాహు అన్హా గారు తమ పిల్లలను ఎలా సంస్కరించేవారు. ఈ విషయము గురించి వారి కుమార్తె సయ్యదహ్ నవాబ్ ముబారకహ్ బేగం రజియల్లాహు అన్హా గారు ఇట్లనిరి. ఈ వయసునకు చేరినను, ప్రత్యేక సాధారణ పుస్తక పఠనము చేసిన తరువాత కూడ నియమములకు అనుగుణమైన సంస్కరణ, శిక్షణ తల్లి గారి వద్ద తప్ప మరెక్కడా నేను పొందలేదు. ఉర్దు చదడం నేర్చుకున్నారు తప్ప వారు పాఠశాలలో విద్యాభ్యాసం చేయలేదు. ప్రవర్తనలు, సంస్కరణ గురించి వారి నియమ నిబంధనలను చూచి అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభము, అల్లాహ్ మసీహ్ శిక్షణ అని భావించక తప్ప మరేమి అనలేము. బాలునిపై గట్టి నమ్మకము, విశ్వాసమును వ్యక్తపరచి తల్లిదండ్రుల నమ్మకమును వమ్ము చేయకూడదనే భావన కల్పించుట వారి శిక్షణలో ఒక పెద్ద నియమము. అనంతరం అబద్ధము పట్ల ద్వేషము, పౌరుషము, అభిమానము గురించి ఉత్తమ పాఠము నేర్పించేవారు. చెప్పినది వినేటట్లు పిల్లలను అలవర్చుము. అనంతరం పిల్లలు పొరపాటు చేసినా ఇబ్బంది లేదని మాతో కూడ వారెల్లప్పుడు అనేవారు. ఎప్పుడు నివారించినా అతడు వినును సంస్కరణ సంభవించును. చెప్పినది వినే అలవాటు ఒక్కసారి పడినచో సంస్కరణ ఆశ ఎప్పుడైనా యుండును. ఇదే వారు మాకు నేర్పించి యుండిరి. తల్లిదండ్రులు లేకున్నా మేము వారి అభీష్టమునకు విరుద్ధముగా ఏదైనా చేసే విషయమును మేము ఊహించలేము. నా పిల్లలు అబద్ధమాడరని హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ ఎల్లప్పుడు అనేవారు. ఈ నమ్మకమే మమ్ములను అబద్ధము నుండి దూరముంచడమే కాక ద్వేషము కలిగేలా చేసేది. వారు కఠినత్వము చూపిన సందర్భము నాకు గుర్తు లేదు. అయినను వారి ప్రత్యేక భయము యుండేది. ప్రపంచ సామాన్య నియమమునకు విరుద్ధముగా మేము వారి కంటే ఎక్కువ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అభయంగా యుండేవారము. అనగా తల్లి కంటే ఎక్కువ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో నిర్భయంగా యుండేవారు. తల్లి గారు హుజూర్‌ను అధికంగా అభిమానించే, గౌరవించే విధమును చూచి మా హృదయములో హుజూర్ ప్రేమాభిమానము మరింత పెరిగేది. పిల్లల సంస్కరణ గురించి మరో ముఖ్యమైన వారిట్లు బోధించేవారు. మొదటి సంతాన శిక్షణపై పూర్తి శ్రద్ధ చూపగలరు. తరువాతి పిల్లలు అతన్ని చూచి వారంతట వారే సన్మార్గములో యుందురు. ఈ నిబంధనలను పాటించినచో పిల్లల భవిష్యత్తు నిజంగానే ఉజ్వలమగును."

(సీరత్ ఉమ్ముల్ ముమినీన్ నుస్రత్ జహాం బేగం పుట 393-396)

(అల్ ఇజ్హార్ లిజవాతిల్ ఖిమారి సంపుటి 3 పుట 24,25)

**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 27 FEB 2020 Issue No. 9.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

దివి: సెప్టెంబర్ 05, 2019. శనివారం

(మహిళ సమావేశమునుద్దేశించి ప్రసంగం)

తషహుద్, తవూజ్ మరియు ఫాతిహా అధ్యాయపు పఠనం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు తెల్పిరి: నేను నిన్నటి జుమాలో తెల్పినట్లు నేడు ప్రపంచీకులు చాలా వేగంగా దేవుని నుండి దూరముగా వెళ్ళుచున్నారు. ఒక పెద్ద సంఖ్య కేవలం దేవుని నుండి దూరముగా ఉండడమే గాకుండా చివరికి దేవుని ఉనికినే తిరస్కరిస్తున్నారు. ప్రాపంచిక భోగభాగ్యాలే సర్వమని భావించే ఇలాంటి పరిసరాలలో ఉంటున్న మనవారిలో కూడ కొందరు ఈ పరిసరాల ప్రభావానికి గురవుచున్నారు. ఇందులో పెద్దలు, పిన్నలు, యువకులు కూడ ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో కొన్ని పెద్ద పెద్ద బాధ్యతను నిర్వహించవలసి ఉంటుంది. అవేమనగా, తమ నడవడికను గమనించుకోవడం, తమను తాము ఈ పరిసర ప్రభావాల నుండి రక్షించుకోవడం, తమ పిల్లలను కూడ ఈ పరిసరాల ప్రభావాన్ని నుండి కాపాడుకోవడం, స్వయముగా తావే ప్రయత్నించుకుంటూ దేవుని సాన్నిహిత్యంను పొందుటకు ప్రయత్నించడం, తమ పిల్లలను కూడ దేవునికి దగ్గరగా చేయుటకు ప్రయత్నించడం, ఈ ప్రాపంచిక మలినాల నుండి తమను తాము రక్షించుకోవడం. తమ పిల్లలను కూడ ఈ ప్రాపంచిక మలినాల నుండి కాపాడుకోవడం వంటివి చేయాలి. అంతేగాకా పిల్లల ముందు ఒక ఆదర్శవంతమైన జీవన విధానాన్ని కొనసాగించాలి. ఫలితముగా పిల్లలు పెద్దలను అనుసరిస్తూ ధార్మికత మరియు దేవుని సామీప్యతను చేకూర్చునట్టి మార్గాలను, దేవుని ఉనికిపై విశ్వాసాన్ని, నమ్మకాన్ని కల్పించునట్టి మార్గాలను, అల్లాహ్ ప్రేమను ఆకాంక్షిస్తూ ఇహపరలోకాలు చక్కదిద్దుకొను మార్గాలను అలవర్చుకుంటారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇట్లు తెల్పిరి: తమ ఆదర్శాన్ని ప్రదర్శిస్తూ, ఈ రంగురంగుల బాహ్య ప్రపంచములో జాగ్రతగా జీవనంను కొనసాగించవలసిన బాధ్యత పురుషులపై ఉన్నట్లే మహిళలపై కూడ కొన్ని బాధ్యతలు గలవు. పిల్లలకు క్రమశిక్షణ నేర్పడం, అల్లాహ్ మరియు అతని ప్రవక్త వారిపై మోపిన బాధ్యతలను నెరవేర్చడం. దేవున్ని ప్రేమించడం, ఒకవేళ దేవునిపై భయభక్తులు ఉన్నచో ఇక్కడి పరిసరాలలో తమ సంతానంను సన్మార్గములో నడిపించుటకై పూర్తి స్థాయిలో శ్రమించడం వంటివి తప్పనిసరి. అనేక మంది తల్లులు తమ పిల్లలను వఖ్ఫే నౌ ఉద్యమములో చేర్చుతున్నారు. అలాంటప్పుడు వారి సంరక్షణ , క్రమశిక్షణ బాధ్యతలు కూడ వారి తల్లిదండ్రులపైనే ఉంటాయి. ఒకవేళ పిల్లలందరి పట్ల ప్రత్యేక శ్రద్ధచూపకుండా, వఖ్ఫే నౌ లేదా వఖ్ఫే నౌయేతర బాలబాలికలందరిపట్ల శ్రద్ధ చూపకుండా కేవలం ఒకరిపైనే శ్రద్ధ చూపినచో మరొకరిపై చెడు ప్రభావం పడుతుంది. వఖ్ఫేనౌ పిల్లలకు క్రమశిక్షణ లభించదు లేదా వఖ్ఫేనౌయేతర పిల్లలకు క్రమశిక్షణ లభించదు. అందుకే కేవలం వఖ్ఫేనౌ పిల్లల పట్లనే మేము శ్రద్ధ చూపుతాము లేదా వఖ్ఫేనౌయేతర పిల్లల పట్లనే మేము శ్రద్ధ చూపుతాము, లేకపోతే బాలల పట్లనే శ్రద్ధ చూపుతాము లేదా కేవలం బాలికల పట్లనే శ్రద్ధ చూపుతాము, వారికి నిబంధనలు విధిస్తాము అని భావించడం సరికాదు. కొందరు తల్లులు అబ్బాయిల విషయం చాలా శ్రద్ధ చూపుతారు, మరి కొందరు తల్లులు అమ్మాయిల విషయంలో ప్రత్యేక శ్రద్ధను చూపుతారు, మరి కొందరు తల్లులు మగ పిల్లల విషయం గారాబం చూపిస్తూంటారు కాని ఆడపిల్లల విషయం ఆంక్షలు విధిస్తుంటారు. ఒకవేళ క్రమశిక్షణలో ఇలాంటి వ్యత్యాసాలు ఉన్నచో, భేదభావాలున్నచో వారిలో ఎవరో ఒకరు తప్పకుండా చెడిపోతారు. అందుకే అందరితో ఒకే విధముగా వ్యవహరించాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇట్లనిరి: ఇక్కడి పరిసరాలలో పిల్లలకు క్రమశిక్షణ నేర్పడం చాలా సున్నితమైన అంశముగా ఉండును. అందుకే చాలా బాగా ఆలోచించి క్రమశిక్షణ వైపు అడుగులు వేయాలి. పురుషులు తమ బాధ్యతలను సక్రమముగా నిర్వర్తించనిచో, వారి నడవడిక పిల్లలపై ప్రత్యేకించి యువకులపై చెడు ప్రభావంను చూపుచున్నచో అట్టి పురుషులకు కూడ సర్దిచెప్పుటకు భార్యలు ప్రయత్నించాలి. తమ భర్తల నడవడికపై కన్నేసి ఉంచాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇట్లనిరి. మహిళలు కుటంబ నియంత్రణ విషయంలో ఆదర్శవంతముగా ఉండాలి. నా అనుచరులు మీ కొరకు ఆదర్శప్రాయులని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు తెలియజేశారు. కావున పురుషులు కూడ ఆదర్శవంతులే. స్త్రీలు కూడ ఆదర్శవంతులే. కేవలం పురుషులే ఆదర్శవంతులు కారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేయు భాగ్యమును పొంది, తమ పవిత్రమైన నడవడికను ఉదాహరణగా చూపిన మహిళలందరు కూడ మనకు ఆదర్శప్రాయులే. అనుచరురాల్లు కూడ ఆరాధనలో తమ ప్రత్యేకతను చాటుకున్నారు. వారు రాత్రివేళలో ఆరాధనలు చేసేవారని, పగటి వేళలో ఉపవాస దీక్షను పాటించేవారని ఉదాహారణలు లభించును. ఫలితముగా వారి భర్తలు వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నా భార్య రాత్రివేళ ఆరాధనలో నిమగ్నమైపోతుంది, ఉదయం వేళ ఉపవాస దీక్షను పాటిస్తుంది, తను తన బాధ్యతలను, హక్కులను సరిగా నెరవేర్చడం లేదని ఫిర్యాదులు చేశారు. అందుకు వారిని మధ్యేమార్గమును అనుసరించవలెనని, కుటుంబ బాధ్యతలను మర్చిపోవునంతగా ఆరాధనలు చేయడం సరికాదని లేదా ధార్మికతయే గుర్తుకు రానంతగా ప్రపంచములో లీనమైపోకూడదని మధ్యేమార్గమను అనుసరించాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు నచ్చజెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ వారికి ఏదైన ఫిర్యాదు ఉన్నచో అది ఒక్కటే. అదేమనగా మా భార్యలు రాత్రివేళలో ఆరాధనలోనే మునిగిపోవుచున్నారు. అక్కడి పరిసర ప్రాంతాలు వారి జీవితాన్ని మార్చేంతగా ప్రభావితమయ్యాయి. కావున ఒకవేళ మహిళలకు కూడ ఏదేని ఫిర్యాదులున్నచో వారిది కూడ ఇలాంటి ఫిర్యాదులే. అనగా మా భర్తలు రాత్రివేళలో ఆరాధనలో నిమగ్నమైపోవుచున్నారు, ఉదయం వేళలో ఉపవాస దీక్షలను పాటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక హదీస్ ఇలా గలదు. ఒక అనుచరురాలి రూపురేఖలు ఎలా ఉన్నాయి అనగా, ఆమె పట్ల ఆమెకే సరిగా శ్రద్ధ లేదు. దుస్తువులు మురికిగా ఉండెను. దుస్తువులను కూడ పట్టించుకోలేదు. తల దువ్వుకోలేదు. ఆ కాలానికి అనుకూలంగా ఎలాంటి సింగారం చేసుకోలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణులలో ఒకరి వద్దకు ఆ మహిళ వచ్చినప్పుడు వారు ఆ మహిళను నీవు ఎందుకు ఇలా ఉన్నావు ? అని ప్రశ్నించగా, అందుకు ఆ మహిళ నా భర్త రాత్రివేళ ఆరాధనలో లీనమై ఉంటాడు. పగలు ఉపవాస దీక్షను కొనసాగిస్తుంటాడు. అతడు నన్ను ఏ మాత్రం పట్టించుకోడు, సరిగా చూడనే చూడడు. అలాంటప్పుడు నేను ఎవరి కోసం సిద్ధం కావాలి?, నేను ఎవరికోసం సింగారించుకోవాలి? అని సమాధానము నిచ్చినది. అప్పుడు ఈ విషయంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణిగారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఫలాన వ్యక్తి భార్య పరిస్థితి ఈ విధముగా ఉన్నది. ఆమె భర్త ఆమెను సరిగా పట్టించుకోవడం లేదని, ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో రోజులు గడుపుచున్నాడని ఆమె తన భర్తను గూర్చి తెలియ జేసింది అని విన్నవించుకొనిరి. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తిని పిలిపించి అతనితో నేను మీ అందరి కంటే ఎక్కువగా అల్లాహ్ సాన్నిహిత్యంలో ఉన్నాను, నేను ఉపవాస దీక్షలను పాటిస్తాను, ఇఫ్తారీ కూడ చేస్తాను, పిల్లల హక్కులను కూడ నెరవేర్చుతాను. భార్యల హక్కులను కూడ నెరవేర్చుతాను. సమాజపు హక్కులను కూడ చెల్లిస్తాను, కావున నీవు కూడ నా భార్య పిల్లల హక్కులను చెల్లించుము అని ఆదేశించిరి. (తదుపరి సంచికలో చదువుము).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz